నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
1
శనివారం | మార్చి 02, 2024 | www.navatelangana.com

పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ పిప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్

ఈ నెల 3,4,5 తేదీల్లో నిర్వహించనున్న పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో పల్స్ పోలియో నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయిలోని 2,15,662 గృహాలలో 75,277 మంది 0-5 సంవత్సరాల పిల్లలకు పల్స్ పోలియో చుక్కలను అందించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 14 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 118 ఆరోగ్య ఉపకేంద్రాలు, 215662 నివాస గృహాలు, 25 ట్రాన్సిట్ పాయింట్లు, 176 హైరిస్ కేంద్రాలు, 523 పోలియో బూ త్ కేంద్రాలు, 1046 టీమ్‌ల ద్వారా 53 రూట్లలో 2332 వ్యాక్సినేటర్ల ద్వారా జిల్లాలో 75,227 మంది 0-5 సంవత్సరాల పిల్లలకు పోలియో చుకలు వేయాలని అధికారులకు ఆదేశించారు. మార్చి 3వ ఆదివారం పోలియో బూత్ కేంద్రాల్లో, మార్చి 4, 5 తేదీల్లో మిగిలిన పిల్లలందరికీ ఇంటింటికీ తిరిగి చుకలు వేయాలని సూచించారు.

అధిక ప్రమాదకర ప్రాంతాలను కవర్ చేయడానికి 24 మొబైల్ టీములను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. విద్యుత్ శాఖ 5వ తేదీ వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో విద్యుత్ కట్ చేయకుండా చూడాలని ఆదేశించారు.

బస్టాండ్, రైల్వే స్టేషన్‌లలో పల్స్ పోలియో కార్యక్రమంపైన పదినిమిషాలకోసారి అనౌన్స్ చేయించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఇమ్యునై జేషన్ అధికారి డాక్టర్ ప్రకాష్, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ గోపాలరావు, జడ్పీ సీఈవో రామ్‌రెడ్డి, డీఆర్డిఓ కౌశల్యదేవి, డీడబ్ల్యుఓ శారద, మెప్మా రేణుక, ఆర్టీసీ డిపో మేనేజర్ లక్ష్మి పాల్గొన్నారు.

ఎంపీ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలి : ఆర్ఎస్పీ

నవతెలంగాణ-పర్వతగిరి

2019లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ దేశ ప్రజలకు, రైతులకు అనేకమైన హామీలు ఇచ్చి ఏ ఒక్కటీ అమలు చేయలేదని, ప్రజల హామీలు మరిచిన బీజేపీని రానున్న ఎంపీ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ (ఆఎస్పీ) రాష్ట్ర కమిటీ సభ్యులు, వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాటాడారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వస్తే ఏడాదికి 2కోట్ల ఉద్యోగాలు, విదేశాల్లో దాచుకున్న నల్లధనాన్ని ప్రతి ఒక్కరి అకౌంట్లలో వేస్తామని హామీ ఇచ్చి ఏ ఒక్కటి నెరవేర్చలేని విమర్శించారు.



2022 నాటికి దేశంలో అన్నదాతల ఆదాయం రెట్టింపు చేస్తానని సగర్వంగా ప్రకటించిన మోడీ ఓట్లు వేసుకుని కేంద్రంలో అధికారులకు వచ్చిన తర్వాత హామీలను తుంగలో తొక్కారని ఆందోళన వ్యక్తం చేశారు. తొమ్మిదేండ్ల మోడీ పాలనలో దేశ ప్రజలకు చేసిందేమీలేదని విమర్శించారు. రైతులను ఆదుకోవాల్సిన ప్రధాని మోడీ కార్పొరేట్లకు కొమ్ముకాస్తూ లక్షల కోట్ల రూపాయల లబ్దిపొందారని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న ఎంపీ ఎన్నికల్లో రైతులు, ప్రజలు, మేధావులు అన్ని వర్గాల ప్రజలు బీజేపీని చిత్తుగా ఓడించాలని కోరారు.



సంఘం భవన నిర్మాణానికి భూమిపూజ

నవతెలంగాణ-భానాపురం

మండల కేంద్రంలో మున్నూరు కాపు కుల సంఘ భవనానికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి శుక్రవారం కొబ్బరికాయ కొట్టి భూమిపూజ చేశారు. అనంతరం జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో మున్నూరు కాపు కుల సంఘ భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శాఖమూరి హరిబాబు, గ్రామపార్టీ అధ్యక్షులు యథ్ల భిక్షంరెడ్డి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్.కె.ముస్తఫా, మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వీరమనేని సాగర్ రావు, సీనియర్ నాయకులు శ్యామ రవి, కందుల సాంబయ్య, కులసంఘ అధ్యక్షులు వీరమల్ల శ్రీనివాస్, కులబాధ్యులు కలకోట మురళి, వీరమల్ల కుమార్, బొమ్మెర భిక్షపతి, బొమ్మెర అశోక్, బైరి భిక్షపతి పాల్గొన్నారు.




కాంగ్రెస్‌లో చేరిన 'జక్కి శ్రీకాంత్'

- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ

నవతెలంగాణ-వర్ధన్నపేట

జాతీయ యువజన అవార్డు గ్రహీత, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు జక్కి శ్రీకాంత్ శుక్రవారం వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ వరదరాజేశ్వరరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గతంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా పని చేసిన శ్రీకాంత్ ఎన్నికల ముందు బీఆర్ఎస్‌లో చేరారు.మళ్ళీ కాంగ్రెస్ పార్టీ ఆహ్వానించడంతో కార్యకర్తలతో కలిసి పార్టీలో చేరగా జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. శ్రీకాంత్‌తో పాటు వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరిన 50మందిని పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో జక్కి శ్రీకాంత్, అంబేద్కర్ నగర్ బీఆర్ఎస్ నాయకులు, మాజీ వార్డు మెంబర్లు సూరారపు రవికుమార్, ఎమ్మార్పీఎస్ వర్ధన్నపేట మండల అధ్యక్షుడు చిన్నపెల్లి రాజు, అంబేద్కర్ సంఘం నాయకుడు చిన్నపెల్లి కుమార్, బుర్ర చందర్, బిర్రు యాకయ్య తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు దొమ్మాటి సాంబయ్య, సీనియర్ నాయకులు కర్ర శ్రీనివాసరెడ్డి, పోలాని దేవేందర్‌రావు, అడ్వకేట్ బద్ధ సూరజ్, చింత బాబు, మరిపట్ల బాబు, మరిపట్ల ఏలియా, బిర్రి యాకయ్య, సమ్మయ్య, కందిక చంద్రయ్య, నాగరాజు, రమేష్, రాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.



మృతుల కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-భానాపురం

మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఒర్సు ఎల్లయ్య అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళ్ళర్పించారు. అతని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన బోడ యాకుబ్ జీవిలత అనారోగ్యంతో మృతిచెందగా అతని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో నర్సంపేట నియోజకవర్గం కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎద్ద జగన్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు ఓటేస్తే బీజేపీకి వేసినట్టే..

- అందుకే ఎన్నికల్లో బీఆర్ఎస్ పోటీ
- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గృహజ్యోతి అమలు
- అటవీ, పర్యాటక, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



నవతెలంగాణ-వరంగల్

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటేస్తే బీజేపీకి అమ్ముకుంటారని అటవీ, పర్యాటక, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఎద్దేవా చేశారు. బల్దియా పరిధిలోని 19వ డివిజన్ భగత్ సింగ్ నగర్‌లో దిడ్డి మల్లిక, మోహన్ ఇంటి ఆవరణంలో శనివారం గృహ జ్యోతి పథకాన్ని ప్రారంభించి జీరో కరెంట్ బిల్లును అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడారు.

సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తర్వాత తొమ్మిదన్నరేండ్లలో బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చలేదన్నారు. పైగా ప్రజల సొమ్ము దుర్వినియోగం చేసి పనికిరాని ప్రాజెక్టులను కట్టి లక్షల కోట్ల రూపాయలను నీటిపాలు చేసిందని విమర్శించారు. నిరుపేదల బతుకులతో ఆడుకుని కనీస అవసరాలను కూడా తీర్చకుండా వారి పొట్టకొట్టిన ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని తీవ్రంగా విమర్శించారు. ఆరు గ్యారెంటీలను అమలు చేసే దిశగా ప్రభుత్వం ముందుకెళ్తుందని, సీఎంగా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన రోజే రెండు గ్యారెంటీలను అమలు చేశామని గుర్తు చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ బీమా పథకం అమలు చేసినట్టు తెలిపారు. మళ్లీ మరో రెండు గ్యారెంటీలను సీఎం, మంత్రి వర్గం కలిసి అమలు చేయాలని నిర్ణయం తీసుకొని రూ.500గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించామని చెప్పారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గృహ జ్యోతి అమలవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం చేస్తున్న మంచి పనులను ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు, ప్రతిపక్షాలు తమపై బురద జల్లుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తొమ్మిదిన్నరేండ్లు బీఆర్ఎస్ వాళ్లు సాధించలేనిది రెండు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం సాధించడంతో చూసి తట్టుకోలేకపోతున్నారని విమర్శించారు. మిగిలిన గ్యారెంటీలను కూడా త్వరలో అమలు చేస్తామని హామీ ఇచ్చారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో పోరపాటున బీఆర్ఎస్ పార్టీకి ఓటేస్తే బీజేపీకి అమ్ముకుంటారని, అందుకే బీఆర్ఎస్ వాళ్ళు పోటీ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్పొరేటర్ గుండేటి నరేందర్, నల్గొండ రమేష్, నవీన్‌రాజ్, మీసాల ప్రకాష్, వేణుగోపాల్, శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.

జంక్షన్లు, పార్కుల అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయండి

కలెక్టర్, బల్దియా ఇన్‌చార్జి కమిషనర్ ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్



జంక్షన్లు, పార్కుల అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్, బల్దియా ఇంచార్జ్ కమిషనర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం వరంగల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో బల్దియా, కుడా ఇంజినీరింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జీహెచ్‌ఎం సీడీసీసీసీ కష్ట తో కలిసి మహానగరవ్యాప్తంగా పచ్చదనం సమృద్ధంతంగా నిర్వహించేందుకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జి కమిషనర్ మాట్లాడుతూ నగరంలో 9 జంక్షన్ లను, 2 పార్కుల పునరుద్ధరణతో పాటు పచ్చదనంపెంచడానికి చర్యలు చేపట్టాల్సిన అవసరముందన్నారు. ఇందుకు సంబంధించిన సమగ్ర ప్రతిపాదనలను (డీపీఆర్) వెంటనే సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం హన్మకొండ బాలసముద్రంలో గల పార్కును అభివృద్ధి చేసి చిల్డ్రన్స్ పార్కుగా తీర్చిదిద్దడంతో పాటు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో రోగుల సహాయకులకు ఆహ్లాద వాతావరణం కల్పించేందుకు గ్రీనరి ఏర్పాటు చేయాలన్నారు. నగరంలో రోడ్లకు ఇరువైపులా, సెంట్రల్ మీడియన్‌లలో మొక్కలు నాటడంతో పాటు జంక్షన్లలో థీమ్డ్ బేస్ నిర్మాణాల ఏర్పాటు చేసి నగర సుందరీకరణకు చర్యలు తీసుకో వాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో కూడా సీహెచ్ అజితరెడ్డి, బల్దియా ఎస్‌ఈ ప్రవీణ్‌చంద్ర, హెచ్‌ఓ రమేష్, ఈఈలు రాజయ్య శ్రీనివాస్, కుడా ఈఈ భీమ్‌రావు పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాలలో లైబ్రరీకి పుస్తకాల బహూకరణ

నవతెలంగాణ-పర్వతగిరి

లీడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లీడ్ చిల్డ్రన్ లైబ్రరీ వ్యవస్థాపకులు కాసుల రవికుమార్ శోభారాణి పర్వతగిరి మండల కేంద్రంలోని కస్తూర్బా బాలిక విద్యాలయంలో శుక్రవారం లైబ్రరీ కోసం పుస్తకాలను బహూకరించారు.ఈ సందర్భంగా పర్వతగిరి మండల విద్యాశాఖ నోడల్ ఆఫీసర్ గాయపు లింగారెడ్డి మాట్లాడుతూ సొంత ఖర్చులతో విద్యార్థుల కొరకు లైబ్రరీ పుస్తకాలను కొనుగోలు చేసి బహూకరించడం అభినందనీయమన్నారు. విద్యా దానం 2అన్నిందానాల్లో గొప్ప దానమని కొనియాడారు. ఈ సందర్భంగా కాసుల రవికుమార్ శోభారాణి మాట్లాడుతూ పేదరికాన్ని జయించాలంటే విద్య ఒక్కటే ఆయుధమని, విద్యార్థులందరూ పుస్తకాలు చదవడం ద్వారా జ్ఞానాన్ని సముపార్జించాలని ఆ జ్ఞానంతో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా రవికుమార్ శోభారాణి దంపతులను కస్తూర్బా పాఠశాల సిబ్బంది శాలువాతో సత్కరించారు.



ఈ కార్యక్రమంలో కస్తూర్బా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ నాజియ సుల్తానా, స్వేరో వరంగల్ జిల్లా నాయకులు గారె జయరాజ్, జంగిలి యాకయ్య బానోతు రమేష్, కస్తూర్బా పాఠశాల సీఆర్‌టీ లు పాల్గొన్నారు.

పనిభారం తగ్గించాలని ఎంపీడీఓకు వినతి

నవతెలంగాణ-భానాపురం

మండలంలో నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీల్లో కార్యదర్శులుగా విధులు నిర్వహిస్తున్న వారిపై ఉపాధి హామీ పథకం పనులు భారంగా మారాయని, తమపై పనిభారాన్ని తగ్గించి ఉపాధి హామీ సంబంధించిన పనులకు ఫీల్డ్ అసిస్టెంట్లు సహకారం తీసుకొని పనులు పూర్తి చేయాలని కోరుతూ శుక్రవారం ఎంపీడీఓ భారతికి కార్యదర్శులు వినతిపత్రం అందజేశారు. మండలంలో 20 గ్రామ పంచాయతీలు ఉండగా అందులో నూతనంగా 11గ్రామపంచాయతీలు ఏర్పడ్డాయని,నూతన గ్రామపంచాయతీలకు ఫీల్డ్ అసిస్టెంట్లను నియమించలేదని తెలిపారు. తొమ్మిది పాత గ్రామ పంచాయతీల వరకే ఫీల్డ్ అసిస్టెంట్లు పని చేస్తున్నారని తెలిపారు.గ్రామ పంచాయతీల పాలకవర్గం పదవీకాలం ముగియడంతో గ్రామాలలో అనేక పనులు కార్యదర్శులు ముందుండి చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీ కార్యదర్శులు అదనంగా ఉపాధి హామీ పనులు చేయడం భారంగా మారిందని, ఉపాధి హామీ పనులు కార్యదర్శుల నుండి మినహా యించి పాత గ్రామ పంచాయతీలలో పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు బాధ్యతలు అప్ప గించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో బాలు, సురేష్, ఉష, హైమ, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో పారిశుద్ధ్య కార్మికుడికి గాయాలు



నవతెలంగాణ-వరంగల్

మేడారం జాతరలో విధులు నిర్వహించడానికి స్వచ్ఛ ఆటో డ్రైవర్‌గా బల్దియా నుంచి వెళ్లిన 18వ డివిజన్ పారిశుధ్య కార్మికుడు బొట్ల దేవసామికి రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. జాతరలో పనులు ముగించుకుని తిరిగి వస్తున్న క్రమంలో ములుగు గట్టమ్మ ఆలయం వద్ద స్వచ్ఛ ఆటోను లారీ ఢీ కొట్టింది. దీంతో దేవసామి తీవ్ర గాయపడి ఎంజీఎం హాస్పిటల్‌లో చికిత్స పొందు తున్నాడు. ఈ నేపథ్యంలో మునిసిపల్ కార్మిక సంఘ నాయకులు శుక్రవారం బాధితున్ని, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆధైర్య పడవద్దని హామీ ఇచ్చారు. అనంతరం మునిసిపల్ కార్మిక సంఘ నాయకులు బల్దియా ముఖ్య ఆరోగ్యాధికారి డాక్టర్ రాజేష్‌ను కలిసి బాధితుడికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ జేఏసీ నాయకులు రాజారపు భాస్కర్, ఉప్పుసంగి రమేష్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బరుపట్ల మహేష్, రాష్ట్ర నాయకులు యాసు బాబు, బొట్ల ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-వరంగల్

ఉమ్మడి జిల్లాలో డిగ్రీ పూర్తి చేసిన ఎస్సీ, ఎస్టీ, బీసీ నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ కులాల అభివృద్ధి సంస్థ ద్వారా ఐదు నెలల పాటు వివిధ ఉద్యోగాలకు నిర్వహించే పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి తెలిపారు. ఉచిత శిక్షణ కోసం దరఖాస్తు చేసుకునేందుకు 23 ఫిబ్రవరి 2024 నుండి 6 మార్చి 2024 వరకు హన్మకొండలోని షెడ్యూల్ క్యాస్ట్ స్టడీ సర్కిల్ ద్వారా www.tsstudycircle.co.in వెబ్‌సైట్‌లో వార్షిక ఆదాయం రూ.లక్షల వరకు ఉన్న వారు ఆన్‌లైన్ మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

అర్హులైన వారికి 10మార్చి 2024 ఆదివారం సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఉదయం 11గంటలకు నుండి ఒంటిగంట వరకు పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు 18మార్చి 2024 నుండి 17 ఆగస్టు 2024 వరకు హన్మకొండ వడ్డేపల్లిలోని ఆర్టీసీ కాలనీలో శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. శిక్షణ కాలంలో రాష్ట్రస్థాయి పోటీ పరీక్షలతో పాటు ఆర్‌ఆర్‌బీ బ్యాంకింగ్ స్టాఫ్ సెలక్షన్ కమిషన్ వంటి ఉద్యోగాల పోటీ పరీక్షలకు భోజన వసతితో కూడిన ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపారు. ఇంతకు ముందు ఏదైనా ప్రభుత్వ సంక్షేమ శాఖ ద్వారా శిక్షణ పొందిన వారు అనర్హులని, ఏదైనా సమాచార నిమిత్తం ఈ నెంబర్ 9542834507 సంప్రదించగలరని కోరారు.

సహాయక వంటమనిషి కోసం ఇంటర్వ్యూ

నవతెలంగాణ-భానాపురం

మండలంలోని అశోక్‌నగర్ గ్రామ కస్తూరిబా మహిళా గురుకుల పాఠశాలలో సహాయ వంటమనిషి కోసం శుక్రవారం ఇంటర్వ్యూ నిర్వహించినట్టు ఎంఈఓ రత్నమాల తెలిపారు. సహాయక వంట మనిషి కోసం 11మంది దరఖాస్తు చేసుకోగా ఏడుగురు హాజరైనట్టు తెలిపారు. ఎంపీడీవో భారతి, ఏఎస్ఐ సుగుణ, ఎంఈఓ సమక్షంలో ఇంటర్వ్యూ నిర్వహించినట్టు ఆమె తెలిపారు.



ఎస్సైకి బీఆర్ఎస్ నాయకుల శుభాకాంక్షలు

నవతెలంగాణ-పర్వతగిరి

పర్వతగిరి ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన గుగులోత్ వెంకన్నను శుక్రవారం వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వరరావు, మాజీ జెడ్పీటీసీ పంతులునాయక్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీకో ఆప్షన్ సభ్యులు మహ్మద్ సర్వర్, నాయకులు, యాకయ్య భూక్య వీరన్న నాయక్, దప్పెర నరేష్ పాల్గొన్నారు.

ఖానాపురం ఎస్సైగా సీహెచ్ రఘుపతి

నవతెలంగాణ-భానాపురం

మండల నూతన ఎస్సైగా శుక్రవారం సీహెచ్ రఘుపతి బాధ్యతలు చేపట్టారు. రఘునాపతిపల్లి పోలీసుస్టేషన్‌లో విధులు నిర్వహించి బదిలీపై ఖానాపురం వచ్చినట్టు వారు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారాలపై కృషి చేస్తామని తెలిపారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

నవతెలంగాణ-పర్వతగిరి

తెలంగాణ రాష్ట్రంలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్లు, రూ.500కే వంట గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలను అమలు చేసిన సందర్భంగా శుక్రవారం సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మండలంలోని ఏనుగల్లు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఈ క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తొర్రి పద్మ, నాయకులు కుమార్, సంపత్, మాసాని యాకూబ్, భిక్షపతి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ నిలిపివేత

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని బూరుగుమళ్ల, రెడ్లవాడ, కొంకపాక ఫీడర్ల పరిధిలో నేడు చెట్ల కొమ్మలు తొలగించడం కోసం ఉదయం 9గంటల నుంచి 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు ఏడీఈ చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలందరూ సహకరించాలని కోరారు.

ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ప్రొఫెసర్ సుంకరి జ్యోతి

నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ లోని చారిత్రాత్మకమైన ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల 100 సంవత్సరాల చరిత్రలో మొట్టమొదటి మహిళా ప్రిన్సిపాల్‌గా రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ సుంకరి జ్యోతి శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జ్యోతి మాట్లాడుతూ కళాశాల సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తానని, బోధన, పరిశోధన మౌలిక వసతులు కల్పనకు తగు చర్యలు చేపడతానన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయానికి మినీ క్యాంపస్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అని ఆమె పేర్కొన్నారు. ప్రొఫెసర్ జ్యోతి ఆర్ట్స్ కళాశాలలో 1992-95 వరకు బీఎస్సీ అభ్యసించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి 1995 నుండి 97వరకు ఎంఎస్సీ ఇన్ ఆర్గానిక్ కెమిస్ట్రీ లో పట్టా పొందారు. 2006లో కాకతీయ విశ్వవిద్యాలయం నుండి ఎమ్మెస్సీ ఇన్ ఆర్గానిక్ కెమిస్ట్రీలో పీహెచ్‌డీ చేశారు. 2002లో జాతీయ ఎన్ఎస్ఎస్ అవార్డు భారత రాష్ట్రపతి చేతుల మీదుగా తీసుకున్నారు. పదవీ బాధ్యతలు చేపట్టిన ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జ్యోతిని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్, అసిస్టెంట్ రిజిస్ట్రర్ సరళ, మాధవి అధ్యాపకులు, ప్రొఫెసర్ హనుమంతు, డాక్టర్ ఉష, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ శ్రీలత. డాక్టర్ రమేష్, డాక్టర్ మంద శ్రీనివాస్, డాక్టర్ చిర్రా రాజు, డాక్టర్ సరిత, కళాశాల పిఆర్‌ఓ డాక్టర్ ఆదిరెడ్డి బోధ నేతర సిబ్బంది రాజు, రాజేందర్, రాధాకష్ణ, సుధాకర్ అభినందనలు తెలియజేశారు.

వైస్ ప్రిన్సిపాల్‌గా డాక్టర్ రమేష్



కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్‌గా సామాజిక శాస్త్ర విభాగం అధ్యాపకుడు డాక్టర్ పుల్లా రమేష్ శుక్రవారం ప్రొఫెసర్ హనుమంతు నుండి పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ అందరి సహాయ సహకారాలతో కళాశాల అభివృద్ధికి పని చేస్తానని ఆయన అన్నారు. డాక్టర్ రమేష్‌ను ఈ సందర్భంగా కళాశాల బోధన , బోధ నేతర సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

నకిలీ ఔషధాల రాకెట్ గుట్టురట్టు

- ఉత్తరాఖండ్‌లో తెలంగాణ పోలీసుల ఆపరేషన్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ఉత్తరాఖండ్లోని కోట్ ద్వార్లో తెలంగాణ పోలీసులు నకిలీ ఔషధాల రాకెట్ గుట్టును రట్టు చేశారు. రూ.43 లక్షల విలువైన నకిలీ ఔషధాలను స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరిని అరెస్టు చేశారు. వారిలో ఒకరు ఈ ఔషధాలను తయారుచేసే ఫ్యాక్టరీ యజమాని విషాద్‌కుమార్. జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్, విజిలెన్స్ అధికారి జన్ను కిరణ్‌కుమార్ నేతృత్వంలో నలుగురు పోలీసుల బృందం ఈ ఆపరేషన్లో పాల్గొంది. కోట్ద్వార్లోని సిద్కుల్లో ఉన్న నె క్టార్‌హెర్బ్ అండ్‌డ్రగ్స్ పరిశ్రమలో ఈనకిలీ ఔషధాలను ఉత్పత్తి చేస్తున్నారు.

బాధిత కుటుంబానికి నాయిని ఆర్థిక సహాయం



నవతెలంగాణ-సుబేదారి

మాలోత్ ప్రశాంత్ కుటుం బానికి వరంగల్ పశ్చిమ ఎమ్మె ల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ఆర్థిక సహాయం అందించారు. కరం టు షాక్‌తో చనిపోయిన గ్రేటర్ వరంగల్ మునిసిపల్ 49వ డివి జన్ కు చెందిన మాలోత్ ప్రశాంత్ కుటుంబానికి వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి ఆర్థిక సహాయం క్రింద చెక్కును అందించా రు. ఎలక్ట్రికల్ డిపార్టుమెంటు తరపు నుండి బాధితకుటుంబానికి ఆర్థిక సహాయం కింద రూ.4.50 లక్షల చెక్కును బాధితుని భార్య మాలోతు సునీతకి అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు నాగపురి దయాకర్, కార్పొరేటర్లు మానస రాంప్రసాద్, జక్కుల రవీందర్ యాదవ్, రాజ మల్లారెడ్డి, కట్టా రఘుపాల్ రెడ్డి, నాగపురి కరణ్, మధుకర్ రెడ్డి, ఎస్ కే.సయిూద్, బంక సరళ, తదితరులు పాల్గొన్నారు.

నగదు బదిలీ చేపట్టాలి : జీఎంపీఎస్

నవతెలంగాణ-పరకాల



జిల్లాలో గొర్ల కురుమ వారికి గొర్ల పంపిణీ నగదు బదిలీ ద్వారా చేపట్టాలని జి ఎం పిఎస్ జిల్లా కార్యదర్శి కాడబోయిన లింగయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నివాస క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరకాల నియోజకవర్గం, మండలంలోని గొర్ల కురుమ కులాలవారికి గొర్ల పంపిణీ ప్రభుత్వం నగదు బదిలీ ద్వారా చేపట్టాలన్నారు. ప్రమాదవశాత్తు గొర్లకాపరులు మరణిస్తే 10 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని, 50 ఏళ్లుదాటిన వారందరికీ రూ.5 వేల పెన్షన్ అందించాలన్నారు. ఇప్పటికైనా గొర్ల కురుమ కులాల వారికి ప్రభుత్వం న్యాయం చేయాల వేడుకున్నారు. అందుకు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి స్పందిస్తూ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేసేలా ప్రయత్నిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గొర్ల కురుమ సంఘం నాయకులు భరత్ కుమార్, రమేష్, రాజకుమార్, కృష్ణమూర్తి, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులు ప్రారంభం

నవతెలంగాణ-ఆత్మకూరు



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ధరణి లో మార్పులు చేర్పులను మార్చి 1 నుండి 9 తారీఖు వరకు ఆయా మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సందర్భంగా శుక్రవారం ఆత్మకూరు మండల తహశీల్దార్ కార్యాలయం లో ఎమ్మార్వో జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో రెవెన్యూ శాఖల అధికారులతో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఆయా మాడ్యులస్ లో 178 పెండింగ్ ఫైల్స్ వచ్చాయి. వాటిని పరిష్కరించేందుకు రెవెన్యూ ఇన్స్పెక్టర్‌ల నేతృత్వంలో మూడు బృందాలుగా ఏర్పాటు చేశామని రేపటి నుండి వారంతా ఫీల్డ్ వెరిఫికేషన్ చేపడతారన్నారు. రైతులు ఇచ్చే పత్రాల ఆధారంగా వారి సమస్యలను మా పరిధిలో ఉన్న వాటిని పరిష్కరిస్తామని ఎమ్మార్వో తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటాం

- వీఆర్‌ఓల సంఘం జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ భీష్మ

నవతెలంగాణ-సుబేదారి

తొమ్మిదేళ్ల తీవ్ర సమస్యకు 90 రోజుల్లోపే పరిష్కారం చూపి 178 మంది పూర్వ వీఆర్వోల కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టనున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని వీఆర్‌ఓల సంఘం జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ భీష్మ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2015 సంవత్సరం నుండి విధి నిర్వహణలో ఉంటూ అకాల మరణం చెందిన పూర్వ వీఆర్వోల కుటుంబాలకు అర్హతల మేరకు కారుణ్య నియామకాలు చేపట్టడానికి ప్రజా తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వాస్తవానికి గతంలో రెవెన్యూ శాఖలో వీఆర్వోలు మరణిస్తే వారి అర్హులైన వారి కుటుంబ సభ్యులకు వీఆర్‌వోగానే కారుణ్య నియామకం చేపట్టాలనే నిబంధన ఉండేది. కానీ ఆ నిబంధనను సవరించి కారుణ్య నియామకాలు చేపట్టాలని 2015 నుంచి గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వానికి సంఘ కమిటీ అనేక పర్యాయాలు విన్నవించినా నిరంకుశంగా వ్యవహరించిందని అన్నారు. దానికి తోడు తెలంగాణ వీఆర్వోల వ్యవస్థ రద్దు చట్టం-2020 పేరుతో అసలు ఏ నిబంధన మేరకు కూడా బాధిత పూర్వ వీఆర్వోల కుటుంబాలకు నియామకాలు చేపట్టకుండా సమస్యని ఇంకా జఠిలం చేసిందన్నారు. ఇదే విషయమై ఆనాటి పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, కలెక్టర్లు కూడా ప్రభుత్వానికి నివేదించినప్పటికీ పెడచెవిన పెట్టి మరణించిన వీఆర్వోల కుటుంబాలకు నియామకాలు చేపట్టకుండా నేటి వరకు తీవ్ర నష్టం మిగిల్చారు అని అన్నారు. కానీ నేటి ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం బాధిత పూర్వ వీఆర్వో కుటుంబాల పట్ల మానవతా దృక్పథంతో ఆలోచించి వారికి ఆర్థికంగా, సామాజికంగా ఆదుకొంటూ ఉద్యోగ భద్రతను కల్పిస్తూ వీఆర్వోల కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేయుటకు ఉత్తర్వులు జారీ చేసిందన్నారు.

గొప్ప నిర్ణయం తీసుకున్నందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రెవెన్యూ ఉద్యోగుల జేఏసీ అధ్యక్షులు లచ్చిరెడ్డి, ఉన్నత అధికారులకు సంఘ కమిటీ హృదయపూర్వక కతజ్ఞతాభివందనాలు తెలియజేస్తున్నదన్నారు.

పోలీసుల అత్యుత్సాహంపై హెచ్‌ఆర్‌సీకి ఫిర్యాదు చేస్తాం : కేటీఆర్





నవతెలంగాణ-ఆత్మకూరు / దామెర

బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అత్యుత్సాహంతో అక్రమంగా అరెస్ట్ చేసిన చితకబాదారని ఈ విషయంపై మానవహక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఛలో మెడీగడ్డ కార్యక్రమానికి వెళ్తున్న కేటీఆర్ ను మండలంలోని గుడెప్పాడ్ ఎస్ఎస్ఆర్ హోటల్‌లో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, నాయకులు కేటీఆర్ ను కలిసి మాట్లాడారు. ఇటీవల ఆత్మకూరు, దామెర బిఆర్ఎస్ నాయకులను కార్యకర్తలను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి చితకబాధిన సంఘటనపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వరంగల్ సిపి అంబర్ కిషోర్ ఝా తో ఫోన్ లో కేటీఆర్ మాట్లాడారు. ఒక ఎస్సైని మాత్రమే సస్పెండ్ చేసి మిగతా అధికారులను కాపాడడం తగదన్నారు. పోలీసులు చట్టం, న్యాయంపరిధిలో పనిచేయాలన్నారు. ఈ సంఘటనలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారన్నారు. ఈ ఘటనపై మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లో ఎప్పటికప్పుడు ఎండగట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నాయకులకు కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని కేటీఆర్ భరోసా ఇచ్చారు. కేటీఆర్ ను కలిసి వారి లో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, దామేర ఎంపీపీ కాగితాల శంకర్, వైస్ ఎంపీపీ జాకిర్ అలీ, ఆత్మకూరు వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్ రెడ్డి, దామెర ఎంపిటీసీ గండు రాము, ఆత్మకూరు మండల అధ్యక్ష, కార్యదర్శి లెతాకుల సంజీవరెడ్డి, బుల్లోజు కుమారస్వామి, ఎఏంసి మాజీ చైర్మన్ కాంతల కేశవరెడ్డి, వేల్పుల గణేష్, రేకుల కిషోర్, కేతిపెల్లి శ్రీధర్ రెడ్డి, కాంతాల రవీందర్ రెడ్డి, గండు రామకష్ణ తదితరులు ఉన్నారు.

కేటీఆర్‌కు ఘనంగా స్వాగతం ...

పరకాల : ఛలో మేడిగడ్డ ప్రాజెక్టును సందర్శించడానికి బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు , ఎంపీలు, ఎమ్మెల్సీలు, నాయకులు భారీ మొత్తంలో శుక్రవారం మధ్యాహ్నం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ మీదుగా భూపాలపల్లి నుండి కాళేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్టుకు వెళుతున్న సమయంలో బీఆర్ఎస్ నాయకులు భారీ సంఖ్యలో కేటీఆర్ కు స్వాగతం పలుకుతూ అభివాదం తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అధ్యక్షులు కేటీఆర్ పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అవినీతి ఆరోపణలకు తరిమికొట్టేందుకు సిద్ధంగాఉండాలని, మేడిగడ్డ ప్రాజెక్టు సందర్శన దేశంలో ఒక మహాద్భుత ప్రాజెక్టు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దన్నారు. కేటీఆర్ వెంట పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, స్థానిక నాయకులు సోద అనితరామకృష్ణ, జైపాల్ రెడ్డి, సాయి తిరుపతి రెడ్డి, నవీన్, బండి సదానందం, కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : మేడిగడ్డ సందర్శనకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పార్టీ శ్రేణులతో కలిసి రోడ్డు మార్గంలో బస్సు యాత్ర చేపట్టారు. మండలంలోని మాందారిపేట స్టేజి వద్ద కేటీఆర్ కాన్వాయ్ కి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతితో పాటు పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కాన్వాయ్ కి పూలు చల్లి స్వాగతం పలికారు. ముందుగా కాన్వాయ్ కి స్వాగతం పలికేందుకు గండ్ర దంపతులతో పాటు అనుచర వర్గం ఒకవైపు గుంపుగా ఉండగా, మరొకవైపు ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదన చారి వర్గం గుంపుగా ఉన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో గండ్ర, సిరికొండ రెండు వర్గాలు వేరువేరుగా ఉండటంతో ఇంకా పార్టీలో వర్గాలు కొనసాగుతున్నాయని ప్రజలు బాహటముగా చర్చించుకో వడం గమనార్హం.

ఎంపీగా చేసిన అభివృద్ధి ఏమిటో పజలకు చెప్పాలి : సీపీఐ

నవతెలంగాణ-ఎల్కతుర్తి



కరీంనగర్ ఎంపీగా గెలిచిన బండి సంజయ్ ఏం అభివృద్ధి పనులు చేసారో ప్రజలకు చెప్పాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కర్రే బిక్షపతి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సెంటిమెంట్ డైలాగ్‌లు, దేవుని పేరుతో ప్రజలను బీజేపీ నాయకులు ఎల్లకాలం మోసం చేయలేరని విమర్శించారు. హైదరాబాద్ తర్వాత వరంగల్ మహానగరంకు ఆనుకొని ఉన్న ఎల్కతుర్తి,భీమదేవరపల్లి, కమలాపూర్ మండలాలు కలిసే ఉన్నాయని కేంద్రంతో మాట్లాడి పరిశ్రమలు తీసుకురావడంలో సంజయ్ పూర్తిగా వైఫలమయ్యారన్నారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగ హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ప్రజలను రెచ్చగొట్టే విషయాలు మానుకొని అభివద్ధికి పాటుపడాలని హితవు పలికారు. నాటి కేంద్ర ప్రభుత్వం స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలను జాతీయం చేసి, ప్రజల సంక్షేమ కోసం కృషి చేస్తే వాటిని నేటి ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రభుత్వం గుజరాత్ వ్యాపారులకు ఈ దేశ సంపదని దోచిపెడుతూ లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తూ దేశ ఆర్థిక వ్యవస్థ రోజురోజుకు దిగజారుస్తూన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయం సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నా రైతులను కేంద్ర ప్రభుత్వం పూర్తిగా పట్టించుకోలేదన్నారు.

రైతులను ఇబ్బంది పట్టే నల్ల చట్టాలను రద్దు చేయాలని, స్వామినాథన్ కమిషన్ నివేదిక అమలు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడటకు కృషి చేయాలన్నారు. విద్య వైద్యం వ్యాపారంగా మారి పోయిందని, చదివిన నిరుద్యోగులకు ఉపాధి కల్పించుటకు పరిశ్రమలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న దేవాదుల ప్రాజెక్టు అసంపూర్తిగా ఉన్న కాలువలను పూర్తిచేసి చివరి ఆయకట్టు వరకు రైతంగానికి నీరందించాలని డిమాండ్ చేశారు. పేదలకు ఇళ్ల స్థలాల కోసం ప్రభుత్వం త్వరితగతిన ఇండ్లు నిర్మించి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరు రాములు, రాష్ట్ర కౌన్సిల్సభ్యులు ఆదరి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు కరే లక్ష్మణ్, నాయకులు శనిగరపు రాజ్ కుమార్, నిమ్మల మనోహర్, తండ ముండయ్య, గడ్డం రాజనర్సు, అంబాల పట్నస్వామి, బాడిషా ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

చెన్నై సిల్క్స్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ ఏర్పాటుచేసిన చెన్నై సిల్క్స్ ఎగ్జిబిషన్ నూతనంగా ఏర్పాటు చేసిన కాకతీయ హోటల్లో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి ఎగ్జిబిషన్‌లో వస్త్రాలను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐదు వేల సొంత మగ్గాలతో నేసిన పట్టు చీరలను సరికొత్త స్టాక్ తో నేరుగా వినియోగదారులకు అందించడం అభినందనీయమన్నారు. ఎగ్జిబిషన్ మేనేజర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ బయట షాప్ లో కంటే 20 శాతం తక్కువకే సొంతమగ్గాలపై నేసిన పట్టు చీరలను అందిస్తున్నామని నగరంలోని హరిత కాకతీయ హోటల్లో శుక్ర, శనివారం, ఆదివారం మూడు రోజులపాటు ప్రజలకు ఎగ్జిబిషన్ అందుబాటులో ఉంటుందని అతి తక్కువ ధరలో నాణ్యమైన వస్తువులను నగరవాసులు పొందే అవకాశం కల్పిస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేల్స్ మేనేజర్ వాసుదేవ తదితరులు పాల్గొన్నారు.

ఉగాది పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-హన్మకొండ

తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తెలుగు వెలుగు ఉగాది సాహితీ సాంస్కృతిక ఉత్సవాలు-2024ను పురస్కరించుకొని వివిధ రంగాల్లో కృషిచేసిన వారి నుండి తెలుగు వెలుగు ఉగాది మహానంది, మయూరి జాతీయ పురస్కారాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సంస్థ చైర్మన్ పోలోజురాజ్ కుమారాచార్యులు, జాతీయ కన్వీనర్ డాక్టర్ వలబోజు మోహన్‌రావు, తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్ శుక్రవారం తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, ఒరిస్సా, కర్ణాటక, మహారాష్ట్రకు చెందిన వారు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. సాహిత్యం, రచన, కవులు, కళాకారులు, సంగీతం, నత్యం, భరతనాట్యం, కూచిపూడి, కోలాటం, చిత్రలేఖనం, శిల్పం, నాటకం, జానపదం, మిమిక్రీ, అవధానం, విద్య, వైద్యం, ఇంద్రజాలం, ముకాభినయం, హరికథ, బుర్రకథ, ఒగ్గు కథ, రంగస్థలం కళాకారులు, జ్యోతిష్యం, వాస్తు, పురోహితం, సైన్స్ అండ్ టెక్నాలజీ, యోగ, డోలక్, హార్మోనియం, భజన, సామాజిక సేవా, క్రీడాలు, షార్ట్ ఫిలిం, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, విద్యార్థులు, మహిళా యువజన సంఘాలు, పర్యావరణ పరిరక్షణ, గ్రామీణాభివృద్ధి, గ్రామ, పట్టణ ప్రజాప్రతినిధులతో పాటు వివి ధ రంగాల్లో పనిచేస్తున్న వారు పు రస్కారాలకు ఈనెల 20 వరకు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. మరిన్ని వివరాలకు 9100174351, 9441261585 నంబర్లలో సంప్రదించాలని ఆయన అన్నారు.

ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తాం : ఎమ్మెల్యే నాయిని



నవతెలంగాణ-కాజీపేట

ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతీపథకాన్ని అర్హులైన ప్రజలకు అందిస్తామని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. నియోజకవర్గం పరిధిలోని 48వ డివిజన్ దర్గాలో గహ జ్యోతి కార్యక్రమాన్ని శుక్రవారం ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలిండర్ పథకాలను ప్రారంభించి జీరో బిల్ ను గహ వినియోగదారులకు అందించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీ స్కీంలు ప్రభుత్వం ఏర్పడగానే 100 రోజులు కాక ముందే ప్రజలకు అందించడం జరుగుతుంన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సర్తాజ్ బేగం, మాజీ కార్పొరేటర్ మొహమ్మద్ అబూ బాకర్, సీనియర్ నాయకులు ఎస్.కే.అమర్, డివిజన్ అధ్యక్షుడు సింగారపు రవిప్రసాద్, రేణు, శ్రీనివాస్,రవి, ఇంతియాజ్, సతీష్, శ్రీనివాస్, కుమారస్వామి, మంద శివ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డికి చిత్రపటానికి యూత్ కాంగ్రెస్ నేతల పాలాభిషేకం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



రాష్ట్రంలో లక్షలాది మంది నిరుద్యోగుల ఆశలకు ఊపిరి పోస్తూ మెగా డీయస్సీ నోటిఫికేషన్ జారీచేసిన సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి యూత్ కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. శుక్రవారం కాకతీయ యూనివర్సిటీలో హనుమకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అలువాల కార్తిక్ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కార్తీక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గత ప్రభుత్వంలో ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేస్తూ మిగిలి ఉన్న ఖాళీలను అన్ని కలిసి మెగా డీయస్సీ నోటిఫికేషన్ విడుదల చేసినందుకు యావత్ తెలంగాణలో ఉన్న నిరుద్యోగులు అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. వయోపరిమితిని పెంచి నోటిఫికేషన్ ఇవ్వడం అనేది చాలా అదృష్టంగా ఆవిస్తున్నామాఅన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భీమా వినయ్ కుమార్, సెహ్వాగ్, రాహుల్ వర్ధన్, దారవత్ మహేష్, ఎండి.ప్యాయజ్, కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు రంజిత్, రమేష్, వరుణ్, కర్రోజు, ఏసుదాసు, కాకతీయ యూనివర్సిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలతో మమేకమైనప్పుడే ఉద్యోగులకు గుర్తింపు : ఎస్సై



నవతెలంగాణ-శాయంపేట

ప్రజలతో మమేకమైనప్పుడే అధికారులకు తగిన గుర్తింపు లభిస్తుందని ఎస్సై దేవేందర్ అన్నారు. ఎల్‌ఐసీ పరకాల డీఓగా పని చేసిన దేవరనేని వెంకటేశ్వరరావు పదవీ విరమణ కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ ఉద్యోగరీత్యా పదవీ విరమణ ప్రతి ఒక్కరికి ఉంటుందన్నారు. ఎల్ఐసీలో ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఉద్యోగరీత్యా పదవీ విరమణ పొందినప్పటికీ భవిష్యత్తులో సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని అన్నారు. అనంతరం పూలమాలలు, శాలువా, మెమొంటోలతో ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో రిటైర్డ్ చీఫ్ మేనేజర్ నాగేశ్వరరావు, విట్టల్ రెడ్డి, హనుమారెడ్డి, సిరాజ్, వెన్నంపల్లి పాపయ్య, బాల్ని తిలక్‌బాబు, తాటికొండ వీరస్వామి, వడ్లకొండ భాస్కర్, నామాల రమేష్, సాంబయ్య, కొమరయ్య, కుమారస్వామి, శోభన్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నమ్మకమైన తెలుగు దినపత్రిక
జనగామ
శనివారం | మార్చి 01, 2024 | www.navatelangana.com

బాధిత కుటుంబానికి ఎల్‌ఓసీ అందజేసిన కొమ్మూరి



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

చిన్న పేగు క్యాన్సర్‌తో బాధపడుతున్న జనగామ పట్టణానికి చెందిన నూక విమల కుటుంబ సభ్యులకు శుక్రవారం మాజీ శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఎల్‌ఓసి అందజేశారు. స్థానిక నాయకుల ద్వారా విషయాన్ని తెలుసుకున్న ఆయన సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా నిమ్స్ హాస్పిటల్‌కు చికిత్స కోసం రెండు లక్షల పదివేల ఎల్‌ఓసి మంజూరీ కాగా స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యుడు నూక అమర్నాథ్ మాట్లాడుతూ నిరుపేదలమైన తమకు వైద్యం కోసస్ర ఎల్‌ఓసి అందజేసిన ప్రతాపరెడ్డి మేలు మర్చిపోలేమని కృతజ్ఞతలు తెలిపారు.

చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయం : సీఐ



నవతెలంగాణ-తరిగొప్పుల

వేసవిలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో తోడ్పడతాయని నర్మెట్ట సీఐ సాయి రమణ తెలిపారు. మండల పరిధిలోని అక్కరాజుపల్లి బస్టాండ్ వద్ద యూనిక్యూ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు మంచినీళ్ల రాకేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన చలివేంద్రంను స్థానిక ఎస్సై అయ్యల శ్వేతతో కలిసి సీఐ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన యూత్ సభ్యులను అభినందించారు. అనంతరం సీఐ, ఎస్ఐలను యూత్ సభ్యులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కరుణాకర్, కార్యదర్శి అమరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ వీరేందర్, మాజీ ఎంపీటీసీ కిష్టయ్య గౌడ్, గోరంతల వీరన్న, రమేష్ గౌడ్ నరసింహులు గౌడ్, ఐలయ్య, వెంకటేష్, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఇష్టపడి చదివినప్పుడే వంద శాతం ఉత్తీర్ణత

- జూం మీటింగ్‌లో విద్యార్థులకు కలెక్టర్ దిశా నిర్దేశం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివినప్పుడే వంద శాతం ఉత్తీర్ణత సాధ్యమవుతుందని, ప్రణాళిక, ప్రిపరేషన్, ప్రెజెంటేషన్, ప్రాక్టీస్ అనే అంశాల ప్రాతిపదికన చదివినప్పుడే ఇది సాధ్యమవుతుందని జిల్లాకలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఉద్బోధించారు. శుక్రవారం 10వ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థినీ విద్యార్థులతో పాటు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులతో ఆయన జిల్లా స్థాయిలో జూమ్ సమావేశం నిర్వహించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ప్రణాళిక ప్రకారం చదివి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాను ప్రథమ స్థానంలో నిల్పాలన్నారు. మంచి ఆరోగ్యం, నిద్ర, మంచి ఆహారం, ప్రణాళికతో కూడిన చదువు ఈ నాలుగు అంశాలను ప్రాతిపదికగా 10వ తరగతి విద్యార్థులు కృషి చేయాలని, అభ్యసనంలో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకొని అందరూ ఉత్తీర్ణులు అయ్యేలా శిక్షణ ఇవ్వాలని సూచించారు. అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ ఈ సమావేశం ద్వారా పరీక్షలు అంటే భయం పోయిందని, అన్నిసబ్జెక్టులు ఎలా ప్రిపేర్ కావాలో, పరీక్షలు ఎలా రాయాలో విషయంలో చక్కగా వివరించారని చెప్పారు. డీఈవో రాము మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ స్లిప్ టెస్టులు ఎప్పటికప్పుడు విద్యార్థుల ప్రతిభను మదింపు చేసుకుని ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేస్తున్నామని తెలిపారు. గణితంలో నిమ్మ వాసుదేవా రెడ్డి, ఆంగ్లంలో ఆనంద్ నిపుణులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి సమన్వయకులుగా డిసిఇబి కార్యదర్శి చంద్రమోహన్, సెక్టోరల్ అధికారి శ్రీనివాస్, ఏసీజీ రవికుమార్, డిసిఇబి సహాయ కార్యదర్శి మెరుగు రామరాజు వ్యవహరించారు.

ఇంటర్ పరీక్షలకు 3235 మంది హాజరు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లాలో 18 పరీక్షా కేంద్రాలలో శుక్రవారం జరిగిన ఇంటర్మీడియట్ పరీక్షలకు జనరల్ విభాగంలో హాజరు కావలసిన 3308 మంది విద్యార్థులకు గాను 3235 అందు విద్యార్థులు పరీక్ష రాయగా 73 మందు విద్యార్థులు గైర్హాజరైనట్లు ఇంటర్మీడియట్ జిల్లా అధికారి భైరు శ్రీనివాసు ఒక ప్రకటనలో తెలిపారు. ఒకేషనల్ విభాగంలో 1289 కొంత విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 1163 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు 126 మంది గైర్హాజరై నట్లు పేర్కొన్నారు. డిఇసి సభ్యులు కే.ఆంజనేయరాజు గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ దేవరుప్పుల, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, కొడకండ్ల కళాశాలలను సందర్శించారు.

నేడు సేవాలాల్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-పాలకుర్తి

రాష్ట్ర విభజన జరగకముందు తెలంగాణలోని జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని టీఎస్కే తండాలో సేవాలాల్ ఆలయం మొదటిది. గత 25 ఏళ్లుగా తెలుగు విశ్వవిద్యాలయం సహకారంతో ప్రొఫెసర్ కీర్తిశేషులు అన్నావజుల మల్లికార్జున్ ప్రోత్సహంతో ఆలయ పూజారి ధారావత్ మంగ్య నాయక్ సేవాలాల్ జయంతి వేడుకలను నిర్వహిస్తూ ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. సేవాలాల్ ఆలయ నిర్మాణం కోసం గిరిజన కేంద్రం పాలకుర్తిలో గత ప్రభుత్వ హయాంలో స్థలాన్ని కేటాయించారు. హంగులు ఆర్భాటాలతో ఆలయ నిర్మాణం కోసం ప్రభుత్వం కోటి రూపాయలు మంజూరు చేయడంతో పాటు ఆలయ నిర్మాణ కమిటీ విరాళాలను సేకరించినప్పటికీ ఆలయ నిర్మాణ పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే చందంగా ఉంది. ఆలయ నిర్మాణానికి పిల్లర్ గుంతలు తీసినప్పటికీ ఆలయ నిర్మాణ కమిటీ అలసత్వం, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల నిర్మాణం కోసం వేసిన సామాగ్రిని ఎత్తుకెళ్లారు.

జయంతి వేడుకలకు హాజరుకానున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలకు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలు హాజరవుతున్నారని జయంతోత్సవ కమిటీ నియోజకవర్గ కన్వీనర్ జాటోతు హమ్యా నాయక్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ అధికారికంగా నిర్వహించే సేవాలాల్ మహారాజ్ నియోజకవర్గస్థాయి జయంతి వేడుకలకు ప్రజాప్రతినిధులు తండా పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఇరవెన్ రోడ్డులో గల సబ్ స్టేషన్ ఎదురుగా సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణ ప్రదేశంలో జయంతి ఉత్సవాల సందర్భంగా భోగ్ బండారో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. జయంతి ఉత్సవాలను విజయవంతం చేసేందుకు జయంతి ఉత్సవ నిర్మాణ కమిటీ కృషి చేయాలని కోరారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



నవతెలంగాణ-జఫర్‌గడ్

మండలంలోని హిమ్మత్‌నగర్ గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం తాండూరి సుధాకర్ అధ్యక్షత వహించగా మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి జీవితంలో ఉపాధ్యాయులుగా చేయడం క్రమశిక్షణ నేర్పుతోందన్నారు. స్వయం పరిపాలన దినోత్సవంలో విద్యార్థులు పాల్గొనడం అమూల్యమైన అవకాశం అన్నారు. ప్రధానోపాధ్యాయుడిగా చవన బోయిన వరుణ్ వ్యవహరించారు.

వనపర్తి ఉన్నత పాఠశాలలో మాక్‌పోలింగ్



నవతెలంగాణ-లింగాలఘనపురం

ఓటరు పరీక్షల కార్యక్రమంలో భాగంగా కేంద్ర ఎన్నికల సంఘం సూచన మేరకు శుక్రవారం మండలంలోని జెడ్పీహెచ్‌ఎస్ వనపర్తి ఉన్నత పాఠశాలలో నమూనా ఎన్నికల నిర్వహణ నిజమైన ఎన్నికను తలపించింది. పదవ తరగతి విద్యార్థులు ప్రియాంక (తాళం గుర్తు) శ్రీజ (లాంతరు) రిషిత (గంట) గుర్తులతో పోటీ చేశారు. ప్రిసైడింగ్ అధికారిగా మానస, పోలింగ్ అధికారులుగా రమ్య, వైష్ణవి, భావన వ్యవహరించారు. క్యూ లైన్‌లో నిలబడి విద్యార్థులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు అయిత నర్సింహులు, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులకు తగు సూచనలు ఇస్తూ అభినందించారు. రాబోయే ఎన్నికల్లో సరైన అభ్యర్థిని ఎన్నుకునే విధంగా ఈ నమూనా ఎన్నికల నిర్వహణ అందుకు ఉపయోగపడుతుందన్నారు.

మహిళా బిల్లుతో స్వేచ్ఛనిచ్చింది మోడీ

- మాజీ మంత్రి ఈటెల రాజేందర్



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మహిళా బిల్లుతో మహిళలకు స్వేచ్ఛనిచ్చింది నరేంద్ర మోడీ ఘనతయని మాజీ మంత్రి ఈటెల రాజేందర్ అన్నారు. బీజెపి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన విజయసంకల్ప యాత్ర రోడ్ షో యాత్ర సాయంకాలం చేరుకుంది. స్థానిక శివాజీ చౌరస్తా వద్ద జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ఈటెల రాజేందర్ మాట్లాడుతూ మహిళల ఔన్నత్యం చాటాలని అన్ని రంగాల్లో, ముఖ్యంగా రాజకీయ అవకాశాలు ఎక్కువగా కల్పించిన ఘనత మోదీ ప్రభుత్వానిదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గుండె విజయ రామారావు, మాజీ ఎమ్మెల్యేలు రాజేశ్వర్ రావు, మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర నాయకులు బొజ్జపల్లి సుభాష్, రమేష్, యాత్ర ప్రముఖ్ ప్రమోద్ రెడ్డి, పార్లమెంట్ ప్రభారీ కేవీఎల్ఎన్ రెడ్డి, కో-కన్వీనర్ ఇనుగాల యుగంధర్ రెడ్డి, విజయ రావు, అయిలోని అంజిరెడ్డి, పూంద్రు నవీన్ రెడ్డి, రడపాక ప్రదీప్, శరత్, మధు నాయక్, రాజేశ్వర్, మండలాధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

174 సర్వే నెంబర్‌లో ఇండ్లు లేని పేదలకు 150 గజాల

ఇంటి స్థలం ఇవ్వాలని సీపీఎం మహాధర్నా

- సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి



నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని 26 గ్రామాల్లో ఉన్న ఇండ్లు లేని నిరుపేదలకు గోపాల్ నగర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న 174సర్వేనెంబరు గల ప్రభుత్వ అసైన్డ్ భూమిని ఇండ్లు నిరుపేదలకు 150 గజాల ఇంటి స్థలాన్ని ఇచ్చి ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తా నుండి వందలాది మంది పేదలతో తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి సుమారు రెండు గంటల పాటు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఎం మండల కార్యదర్శి బెల్లం కొండ వెంకటేష్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం భూకబ్జా దారుల నుండి స్వాధీనం చేసుకున్న 174 సర్వేనెంబర్‌లో గల సుమారు 8 ఎకరాల భూమిని నిరుపేదలకు నిరుపేదలకు పంచాలని ఆయన కోరారు. గతంలో పలుమార్లు ఇండ్ల స్థలాల కోసం దరఖాస్తులు పెట్టిన అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. మండలంలో ఇళ్లస్థలాలు కనుక ఉన్న ప్రభుత్వ భూములను అధికార పార్టీకి చెందిన నాయకులు కబ్జాలు చేస్తున్న ప్రభుత్వం పట్టనట్టు వ్యవహరిస్తుందన్నారు. మండలంలో ఉన్న ప్రభుత్వ భూములను వెలికి తీసి పేద ప్రజలకు పంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, మండల కమిటీ సభ్యులు రామగాళ్ల అశోక్, భైరవగోని బలరాం, తాడూరి వెంకటమ్మ, పర్వతం, నరసింహులు, అన్నెబోయిన రాజు, కంత్రి ఐలయ్య, పొన్నాల రాజవ్వ, భాశెట్టి శోభా, బుచ్చమ్మ, ఈదమ్మ, కడగంచి బాలరాజు, చింతల కర్ణాకర్, గంధమల్ల మనీ, నరేష్, గంధమల్ల నవనీత, భాగ్య కడకంచి మల్లయ్య పత్తి వెంకటయ్య రవి, బాబు, కవిత తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలు బ్రహ్మాండంగా జరగాలి

- జాతరలో పరిశుభ్రత పై దృష్టి పెట్టాలి
- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి

శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు బ్రహ్మాండంగా జరగాలని, జాతర విజయవంతానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదేశించారు. ఈనెల7 నుండి 11 వరకు జరిగే శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల విజయవంతానికి శుక్రవారం మండల కేంద్రంలో గల ఎంపీడీవో కార్యాలయంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ అధికారులందరూ సమన్వయంతో పనిచేసి భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భద్రతా లోపం తలెత్తకుండా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు నిర్వహించాలన్నారు. ఆలయం వద్ద వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని, 108 వాహనాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలన్నారు.భక్తులకు తాగునీరు 24 గంటలు అందించాలన్నారు.ఆలయంలోపల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. విద్యుత్‌కు అంతరాయం కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. నిరంతర అన్నదానం ఉంటుందని పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం 24 గంటలు బస్సులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. బావుల వద్ద కంచెలు, పెయింట్ వేసి ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. బెల్ట్ షాపులను మూసివేయాలని ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు.చలువపందిళ్ళు, భక్తుల రద్దీ దృష్ట్యా ప్రసాదం కౌంటర్లు అదనంగా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మొత్తం 32 సీసీ కెమెరాలతో బ్రహ్మోత్సవాల పర్యవేక్షణ ఉంటుందని పేర్కొన్నారు. వీఐపీ దర్శనాల కోసం ఒక్కరికీ 1000 రూపాయలు చెల్లించాలన్నారు. అనంతరం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జెడ్పీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాసరావు, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, ఇండియన్ ఓవర్సీస్ తెలంగాణ చాప్టర్ సెక్రటరీ బొబ్బల రమణారెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు వంగాల మల్లారెడ్డి, స్టేషన్ ఘన్పూర్ ఆర్డీఓ డిఎస్ వెంకన్న, వర్ధన్నపేట ఎసిపి అంబటి నరసయ్య, పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి, తహసిల్దార్ తీరందాస్ వెంకటేశం, ఎంపీడీవో రాములు, ఈఓ లక్ష్మీ ప్రసన్న, పాలకుర్తి, దేవరుప్పుల ఎస్ఐలు మోడం సాయి ప్రసన్న కుమార్, నక్కల చెన్నకేశవులు, డీఈలు, ఏఈలు జీవన్ కుమార్, సంధ్య, శ్రీనివాస్, ప్రశాంతి, రణధీర్ రావు, ఎక్సైజ్ శాఖ సిఐ సంతోష్ రెడ్డి పాల్గొన్నారు.

రవాణా రంగాన్ని నీరుగార్చే...

సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాపర్తి రాజు, బొట్ల శ్రీనివాస్

ఎంవీ యాక్ట్ చట్టాన్ని సవరించాలి

- సీఐటీయూలో చేరిన కారు క్రూజర్ డ్రైవర్లు, ఓనర్స్



నవతెలంగాణ-జనగామ

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మికులను ఇబ్బంది పెట్టేటువంటి ఎంవీ యాక్ట్ 2019 చట్టాన్ని వెంటనే సవరణ చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాపర్తి రాజు, బొట్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేట్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా జనరల్ బాడీ సమావేశం వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించగా సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శి రాపర్తి రాజు బొట్ల శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి కల్పించని కారణంగా స్వయం ఉపాధి కోసం రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమం కోసం సమగ్రమైన విధానంతో రవాణారంగ కార్మికుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి ఆర్థికంగా వారిని ఆదుకోవాలని, దేశాభివృద్ధిలో కీలకమైన రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించే స్థితిలో లేవన్నారు. స్వయం ఉపాధి కోసం బ్యాంకులు, ప్రైవేటు ఫైనాన్స్ సంస్థల నుండి అప్పులు తెచ్చి వాహనాలు కొనుగోలు చేసి రవాణా రంగంలో పనిచేస్తూ కుటుంబాలను పోషించు కోవడం కోసం అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మికులను ఇబ్బంది పెట్టేటువంటి ఎంవీ యాక్ట్ 2019 చట్టాన్ని వెంటనే సవరణ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కారు క్రూజర్ డ్రైవర్లు సిఐటియూలో చేరగా వారికి కండువా కప్పి సంఘంలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు విజేందర్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కోడెపాక యాకయ్య, బూడిద గోపీ, జోగు ప్రకాష్, సునీల్, శ్రీకాంత్, మహేష్, భిక్షపతి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

పల్స్ పోలియోకు అన్ని ఏర్పాట్లు : డీఎంహెచ్‌వో

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లావ్యాప్తంగా ఈనెల 3 నుండి 5 వరకు చేపట్టే పల్స్ పోలియోకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి శ్రీదేవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 16 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో 104 ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాల స్థాయిలో 293 పోలియో కేంద్రాలు, 16 ట్రాన్సిట్ పాయింట్స్ (రైల్వే స్టేషన్, బస్టాండ్ తదితర ప్రాంతాలలో) కేంద్రాల్లో సరిపడా వ్యాక్సిన్ సరఫరా చేశామని పేర్కొన్నారు. జిల్లాలో 1,36,541 గృహాల్లో సర్వే ద్వారా 48,365 మంది పిల్లలను (0-5 ఇయర్స్) గుర్తించి వారందరికీ పోలియో వ్యాక్సిన్ వేసేందుకు జిల్లా స్థాయి, మండల స్థాయి సమావేశాలు ఏర్పాటు చేసి కోఆర్డినేషన్ మీటింగులు ఏర్పాటు చేశామని, సిబ్బందికి శిక్షణ ఇచ్చామని తెలిపారు. మొదటి రోజు బూతు స్థాయిలో, రెండు-మూడవ రోజులలో ఇంటింటికి తిరిగి వాక్సిన్ వేసేందుకు ఏర్పాట్లు చేశామని, ఈ మూడు రోజుల కార్యక్రమంలో సూపర్వైజర్లు, ఆశాలు, ఏఎన్ఎంలు, వైద్యాధికారులు పాల్గొంటారని తెలిపారు. కలెక్టరేట్లో కలెక్టర్ రిజ్వానా భాషా షేక్ పల్స్ పోలియోపోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అ ధికారి రంగాచారి, డిఇఓ రాము, ఇంటర్మీడియట్ జిల్లా అధికారి భైరు శ్రీనివాస్, పౌర సంబంధాల శాఖ అధికారి రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

బైక్ ర్యాలీగా తరలి వెళ్లిన బీజేపీ శ్రేణులు

నవతెలంగాణ-నర్మెట్ట

విజయ సంకల్ప యాత్రలో భాగంగా శుక్రవారం కొమురవెల్లిలో ప్రారంభమై చేర్యాల, బచ్చన్నపేట, జనగామ సంకల్ప యాత్ర విజయవంతానికి నర్మెట నుంచి బైక్ ర్యాలీగా బిజెపి శ్రేణులు తరలివెళ్లారు. అనంతరం మండలాధ్యక్షులు దావత్ రాజు నాయక్ మాట్లాడుతూ పేదవాడికి సంక్షేమ పథకాలు అందాలంటే మరోసారి మోడీ ప్రభుత్వం రావాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేప జిల్లా కార్యదర్శి సోక్కం అనిల్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు షాతెల్లి రాజు, జిల్లా కిషన్ మోర్చా కార్యదర్శి భైరగోని ఆంజనేయులు, మండల ఉపాధ్యక్షులు ధారవత్ వినోద్, కొన్నే రాజు, రాబోయిన జహంగీర్, గిరిజన మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ధరావత్ నరేష్, బీజేవైఎం మండలాధ్యక్షులు పోలు రాజు, స్పోర్ట్స్ కన్వీనర్ నక్క సంపత్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు రాజబోయిన శ్రీనివాస్, బొల్లం అవినాష్, మండల ప్రధాన కార్యదర్శి రంజిత్, మండల కార్యదర్శి యాదగిరి, దళిత మోర్చా మండలాధ్యక్షులు, భూత్ అధ్యక్షులు కృష్ణమూర్తి, కిరణ్, రాజు, సుధాకర్, సోషల్ మీడియా కన్వీనర్ మోహన్ భాష పాల్గొన్నారు.

కేటీఆర్ బృందానికి స్వాగతం

స్టేషన్‌ఘనపూర్ : మేడిగడ్డ ప్రాజెక్టు సందర్శనలో భాగంగా నియోజకవర్గ కేంద్రంలో స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సూచనలతో శుక్రవారం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావుతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నేతలు తరలి వెళ్తుండగా రైస్ మిల్లర్ల రాష్ట్ర ఉపాధ్యక్షులు, బీఆర్ఎస్ జిల్లా నాయ కులు బెల్దే వెంకన్న ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎడవెళ్లి క్రిష్ణారెడ్డి, నరేందర్ రెడ్డి, పోగుల సారంగపాణి, రాపోలు మధుసూదన్ రెడ్డి, బూర్ల శంకర్, నాగరబోయిన యాదగిరి, మామిడాల లింగారెడ్డి, ఇల్లందుల సుదర్శన్, బొమ్మిశెట్టి బాలరాజు, మండలాధ్యక్షులు మాచర్ల గణేష్, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు గన్ను నర్సింహులు,రజాక్, రాజ్ కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మేడిగడ్డపై కాంగ్రెస్ దుష్ప్రచారం : ఎమ్మెల్యే శ్రీహరి

లింగాలగణపురం: సాగు,తాగునీరు అందించలేక కాంగ్రెస్ ప్రభుత్వం మేడిగడ్డపై దుష్ప్రచారం చేపట్టిందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మాజీ మంత్రి దయాకర్ రావు, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని నెల్లుట్ల గ్రామ సమీపంలోని ఆర్టీసీ కాలనీ వద్ద హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారి బైపాస్‌లో పార్టీ వర్క్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు స్వాగతం పలికారు. స్థానిక జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి కేటీఆర్‌కు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి, నాయకులు నాగేందర్, మధు, రాజు, శ్రీశైలం, ఆంజనేయులు, గోవర్ధన్, గంగాధర్, శ్రీహరి, శ్రీనివాస్, యాదగిరి, గణపతి పాల్గొన్నారు.

త్వరలో ప్రజాపాలన సేవా కేంద్రాలు : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లాలో త్వరలో ప్రజాపాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. శుక్రవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతా కుమారి హైదరాబాద్ నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో పాల్గొన్న అనంతరం ఆయన కలెక్టరేట్లోని ప్రధాన సమావేశ మందిరంలో అధికారులతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనగామ మున్సిపాలిటీ, ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజాపాలన సేవా కేంద్రాలు ఏర్పాటు చేస్తామని వివరించారు. అన్ని పని దినాల్లో ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5:00 వరకు కేంద్రాలు కొనసాగుతున్నారు. ఆయా కేంద్రాల్లో ఒక అధికారి, ఆపరేటర్ ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు కలిపిస్తామని చెప్పారు. ప్రజాపాలన దరఖాస్తులు నూతనంగా సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంటాయన్నారు.

ధరణి పరిష్కారానికి 9 వరకు స్పెషల్ డ్రైవ్

- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా
- కార్యాలయాలు పరిశుభ్రంగా ఉంచాలని హెచ్చరిక

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

తహశీల్దార్ కార్యాలయం పరిశుభ్రంగా లేదని ఇలా ఉంటేఎలా...? పట్టించుకోవడం లేదా..? పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా హెచ్చరించారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించిన నేపథ్యంలో ఈ నెల1 నుంచి 9 వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించబడుతుందన్నారు. మార్చి 9లోగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి మండలాల వారీగా దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించే విధంగా జిల్లా అంతటా ప్రతీ మండలానికి బృందాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కాలయాపన లేకుండా సమస్యలు పరిష్కరించాలని కింది స్థాయి అధికారులకు సూచించారు. దరఖాస్తు దారుడి భూమి విలువ ఆధారం చేసుకొని ఆర్డిఓ, కలెక్టర్ పరిధి, ఆ పైగా సిసిఎల్ఏ పరిష్కరించే వీలు ఉంటుందని తెలిపారు. ఒక దరఖాస్తును ఆమోదించిన తిరస్కరించిన అందుకు గల కారణాలను దరఖాస్తుదారుడికి స్పష్టం చేయాల్సి ఉంటుందన్నారు. ఎన్నికలకు సంబంధించిన ఫారం-6 నమోదులో అలసత్వం వహించొద్దని, మార్పులో ఫారం-8 ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు, డీటి విజయ్ కుమార్, ఆర్ఐలు అర్జున్, రవీందర్, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

- క్యాంపు కార్యాలయం పనులను వేగవంతంగా పూర్తి చేయాలి
- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి

గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మామిడాల యశ స్విని రెడ్డి అన్నారు. శుక్రవారంమండలంలోని మల్లంపల్లి, వావిలాల, దర్గపల్లి, పాలకుర్తి గ్రామాల్లో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకే సీఎం రేవంత్ రెడ్డి కృత నిశ్చయంతో ఉన్నారని తెలిపారు. బురదమయం లేని గ్రామాలుగా తీర్చి దిద్దడమే తన ముందున్న కర్తవ్యమని, ప్రతి గ్రామంలో సిసి రోడ్లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులన్నీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రోడ్లకు సరిపడా నిధులు ఉన్నాయని మార్చి చివరి కల్లా గ్రామాల్లో రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి క్యాంపు కార్యాలయాన్ని సందర్శించి పరిశీలించారు. క్యాంపు కార్యాలయం పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండలాధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, ఇండియన్ ఓవర్సీస్ తెలంగాణ చాప్టర్ సెక్రెటరీ బొబ్బల రమణారెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు వంగాల మల్లారెడ్డి, పాలకుర్తి ఎంపీటీసీ కమ్మగాని పుష్పలీల, పట్టణాధ్యక్షుడు కమ్మగాని నాగన్న గౌడ్, పోగు శ్రీనివాస్, మాచర్ల పుల్లయ్య, గణేష్, నాయకులు గాదపాక భాస్కర్, పెనుగొండ రమేష్, జలగం కుమార్, గడ్డం యాక సోమయ్య, కారుబోతుల శ్రీనివాస్, పన్నీరు వెంకన్న, ఎండి సలీం తదితరులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాలను పరిశీలించిన డీసీపీ

నవతెలంగాణ-జనగామ

ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను జనగామ డీసీపీ సీతారాం పరిశీలించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పలు ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల్లో నిర్వహణ సరళిని బందోబస్తును డీసీపీ తనిఖీ చేశారు. ఎలాంటి అవాంఛనీయ సం ఘటన జరగకుండా బందోబస్తు నిర్వహించాలని ఎస్‌హెచ్‌ఓ రఘుపతి రెడ్డిని ఆదేశించారు.



సరైన కారణం ఉంటే అనుమతించాలి

- జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఈ నెల అంతా పరీక్షలు కొనసాగుతాయని, ఒక నిమిషం ఆలస్యంగా విద్యార్థులు వస్తే సరైన కారణం ఉంటే అనుమతించాలని సూచించారు. పరీక్ష కేంద్రంలోకి ప్రతి ఒక్కరిని తనిఖీ చేసి లోపలికి పంపాలని ఆదేశించారు. ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12:00 వరకు ఎవరిని బయటికి పంపవద్దని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే సెల్ ఫోన్లు అనుమతించాలని చెప్పారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ అనిల్ కుమార్, డిఆర్డిఓ పిడి మొగులప్ప, డిఐఈఓ శ్రీనివాస్, డీఈవో రాము, డిపిఓ రంగాచారి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఘనంగా తరాల అర్చన-వీరేష్ యాదవ్ జన్మదిన వేడుకలు




నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలంలోని కేసముద్రం స్టేషన్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ప్రభు రాణి ఆధ్వర్యంలో తరాల అర్చన-వీరేష్ యాదవ్‌ల జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేసముద్రం పరధిలోని 4 అంగన్ బడి సెంటర్స్‌లోని పిల్లలకు ఆట సామగ్రి కిట్‌లను, పిల్లలకు పండ్లను పంపిణీ చేశారు. పేద వారికి 1 క్వింట రైస్ బ్యాగ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్, ఆయాలు, అంగన్వాడి పి ల్లలు తదితరులు పాల్గొన్నారు.

ఖాళీ ప్లాట్లలో చెత్త చేరితే యజమానులదే బాధ్యత

- మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్



నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు మున్సిపల్ పరిధిలోని ఖాళీ ప్లాట్‌లలో మురుగునీరు, చెత్తాచెదారం చేరి నిల్వ ఉంటే ప్లాట్ యజమానులదే బాధ్యత అని మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ తెలిపారు. శుక్రవారం పలు ఖాళీ ప్లాట్లను ఆయన సందర్శించారు. మున్సిపల్ పరిధిలో కాళీ ప్లాస్టల సర్వే జరుపుతున్నామన్నారు.ఖాళీప్లాట్ల యజమానులు ఎలాంటి మున్సిపల్ అనుమతులు లేకుండా మూడు ఫీట్ల ఎత్తు వరకు ప్లాట్ చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించుకోవచ్చు అని తెలిపారు. దీనివలన ఖాళీ ప్లాటులో చెత్తాచెదారం, మురుగునీరు చేరకుండా ఉంటుందని, సదరు ప్లాటుకు రక్షణ కూడా ఉంటుందని ఈ విషయాన్ని ప్లాట్ యజమానులు గ్రహించి కాంపౌండ్ వాల్ నిర్మించుకొని ప్లాట్లను శుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. ఇప్పటికే పలుమార్లు ప్లాటు యజమానులకు నోటీసులు అందజేశామని తెలిపారు. లేనిపక్షంలో సదరు ప్లాట్లను మున్సిపల్ చట్ట ప్రకారం స్వాధీనం చేసుకుంటామని కమిషనర్ శాంతి కమార్ హెచ్చరించారు.

సంపూర్తిగా ఇంటిగ్రేటెడ్ మార్కెట్... నిధుల కోసం సీఎంకు విన్నవిస్తా...

- ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్



నవతెలంగాణ-మహబూబాబాద్

బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా అసంపూర్తిగా నిర్మించి వదిలేసిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావడానికి ఈ అవసరమైన నిధుల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడుతానని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. శుక్రవారం మహబూబాబాద్‌లో ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను సందర్శించి పరిశీలించారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికలసందర్భంగా కేటీఆర్ వస్తున్నాడని పూర్తికాని ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను ప్రారంభించి వదిలేశారని విమర్శించారు. మార్కెట్ నిర్మాణం పూర్తి కావడానికి కోటి 50 లక్షలు నిధులు అవసరమవుతాయని ఎమ్మెల్యే అన్నారు. ఈ మార్కెట్‌ను ప్రారంభించినట్లయితే కూరగాయలు, మాంసం, చేపలు, పూలు, పండ్లు ఒకే దగ్గర కొనుగోలు చేసే అవకాశం వినియోగదారులకు ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి కోటి యాభై లక్షల రూపాయల నిధులు మంజూరుకి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ కాంగ్రెస్ అధ్యక్షులు గణపురపు అంజయ్య, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్స్, సీపీఎం ఫ్లోర్ లీడర్ సూర్ణపు, సోమయ్య, సీపీఐ కౌన్సిలర్ బి.అజయ్ సారథి,కాంగ్రెస్ వార్డు కౌన్సిలర్లు, పోతురాజు, కోడి శ్రీను, టిపిసిసి అధికార ప్రతినిధి, చుక్కల ఉదయ్ చందర్ పాల్గొన్నారు.

రక్తదానం మరొకరికి ప్రాణదానం

- పాలకుర్తి కాంగ్రెస్ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి



నవతెలంగాణ-తొర్రూరు

రక్తదానం మరొకరికి ప్రాణదానమని, ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి అనుమాండ్ల జాన్సీ రాజేందర్‌రెడ్డి పిలుపు నిచ్చారు. శుక్రవారం స్థానిక రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా పలువురు రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో రక్తం అందక ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని, ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ ప్రతి మూడు నెలలకు ఒక్కసారి రక్తదానం చేయాలని కోరారు. ఈ రక్తదాన శిబిరంలో 40యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు చెప్పారు. రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరికీ మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సిరికొండ విక్రమ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కేలిరెడ్డి నిరంజన్ రెడ్డి, అనుమాండ్ల తిరుపతిరెడ్డి, చాపల బాపు రెడ్డి, చిత్తలూరి శ్రీనివాస్,కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణాధ్యక్షులు సోమ రాజశేఖర్,యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పయ్యావుల ప్రవీణ్ యాదవ్, సంస్థ ప్రతినిధులు పూర్ణాచారి,రమాకాంత్, చందు రెడ్డి, రాజు, ప్రవీణ్, ప్రకాష్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి డాక్టర్ హితేష్, వైద్య సిబ్బంది వెంకన్న, అరుణ, వనజ, నౌసీన్, మరియ, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎస్సీలకు కేటాయించాలి : గుజ్జునూరి బాబురావు



నవతెలంగాణ-ఇనుగుర్తి

కేసముద్రం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని ఎస్సీ సామాజిక వర్గానికి ఇవ్వాలని ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ జిల్లా నాయకులు గుజ్జునూరి బాబురావు కోరారు. శుక్రవారం ఉదయం మహబూబాబాద్ ఎమ్మెల్యే కార్యాలయంలో డాక్టర్ భూక్య మురళి నాయక్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. బాబురావు మాట్లాడుతూ 1988 నుండి కాంగ్రెస్‌లో ఉంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేశారని, ఎవరు ఎన్ని ఆశలు చూపినా జెండా వదలకుండా ఉండి ఈరోజు వరకు పార్టీలో కొనసాగుతున్నానని, ఇప్పటివరకు సరైన గుర్తింపు లేక ఉన్నామని, ఈసారి కేసముద్రం మార్కెట్ చైర్మన్ పదవిని ఎస్సీలకు కేటాయించాలని ఎమ్మెల్యే మురళి నాయక్‌ను కోరారు.



తొర్రూరు లైన్స్ క్లబ్‌కు అవార్డుల పంట

- ఉత్తమ రీజియన్ చైర్మన్‌గా రేగురి వెంకన్న

నవతెలంగాణ-తొర్రూరు

హనుమకొండ శాయంపేటలో లయన్స్ తక్షణపూర్వ జిల్లాగవర్నర్ లయన్ కన్నా పరశురాములు అధ్యక్షతన శుక్రవారం జరిగిన ఎక్సలెన్స్ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో తొర్రూరు లయన్స్ క్లబ్ అత్యధిక అవార్డులు కైవసం చేసుకుంది. 2022-23లో చేసిన సేవలకు రీజియన్ చైర్మన్ లయన్ రేగురి వెంకన్న, జోన్ చైర్మన్ లయన్ ప్రతాపని వెంకటేశ్వర్లుకు ప్రతిష్టాత్మకమైన ఇంటర్నేషనల్ ప్రెసిడెన్షియల్ అవార్డ్స్ లభించాయి. రీజియన్ సెక్రటరీ లయన్ దామెర సరేష్ మల్టిపుల్ అవార్డును అందుకున్నారు.అలాగే ఒకటవ జోన్‌లోని తొర్రూరు, సేవాతరుణి, వినాయక ఫ్రెండ్స్, టీచర్స్, ముంద్రాయి, తిరుమలగిరి క్లబ్బులు వివిధ అంశాల్లో అవార్డులు గెలుచుకున్నాయి. ఈ కార్యక్రమంలో మల్టిపుల్ చైర్మన్ విద్యాసాగర్ రెడ్డి, జిల్లా గవర్నర్ లయన్ ఎన్.వెంకటేశ్వరరావు, పూర్వ డిసిఎస్ లయన్ నాగబండి రవీందర్, పూర్వ డిసిటి లయన్ అల్లాడి ప్రభాకర్ రావు, రెండవ ఉపజిల్లా గవర్నర్ లయన్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య, లయన్ చంద్రగిరి ప్రసాద్ పాల్గొన్నారు.

ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా దేవేందర్ రెడ్డి



నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు లిటిల్ ఫ్లవర్ విద్యాసంస్థ అధినేత అనుమాండ్ల దేవేందర్ రెడ్డి తెలంగాణ రికగ్నైజ్ స్కూల్ మేనేజ్మెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు.గురువారం హైదరాబాదులో జరిగిన ట్రస్మా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో మహబూబాబాద్ జిల్లాలో ట్రస్మా చేస్తున్న సేవలను గుర్తించి తొర్రూరుకు చెందిన దేవేందర్‌రెడ్డిని రాష్ట్ర కమిటీలోకి తీసుకున్నారని మహబూబాబాద్ జిల్లా ట్రస్మా అధ్యక్షులు ముత్తినేని జయప్రకాష్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు జయప్రకాష్, కార్యదర్శి యాకాంతం గౌడ్, కోశాధికారి అప్పారావు, జిల్లా కార్యవర్గానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తన మీద నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందిస్తున్న బడ్జెట్ ప్రైవేటు పాఠశాలలకు నిరంతరం అండుబాటులో ఉంటూ సేవలందిస్తానని తెలిపారు. రాష్ట్ర కమిటీలో అడ్వైజర్‌గా శంభా రెడ్డి, వెంకట్‌రెడ్డి,జాయింట్ సెక్రటరీగా మహబూబాబాద్ నుండి ఖలీదు పాషాలను ఎన్నుకున్నట్లు జయప్రకాశ్ తెలిపారు.

ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యం : మంత్రి సీతక్క



నవతెలంగాణ-గంగారాం

నిరుపేదలకు సంక్షేమ పథకాలను అందజేయడమే ప్రభుత్వలక్ష్యమని మంత్రి దనసరి అనసూయ (సీతక్క)అన్నారు. శుక్రవారం మంత్రి ములుగు నియోజకవర్గంలోని కొత్తగూడ, గంగారం మండలాల్లో విస్తృతంగా పర్యటించి పలు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ముందుగా కొత్తగూడ మండలంలోని గాంధీనగర్, పోలారం గ్రామాలలో సిసి రోడ్లకు శంకుస్థాపన చేసారు. మడగుడలోని కృష్ణనగర్‌లో ట్రాన్స్ఫార్మర్‌కు ప్రారంభోత్సవం చేశారు.మడగూడలో చుంచ వారి ఇలవేల్పు అయిన బాల కుమారస్వామి ఆలయాన్ని మంత్రి సందర్శించారు. ఆలయ అభివృద్ధిని తెలుసుకొని సౌకర్యాల పనుకు 5 లక్షలు మంత్రి కేటాయించారు. ఎలక్షన్ కోడ్ రాక ముందే పనులు త్వరగా మొదలు పెట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు.గంగారం మండల కేంద్రంలో రూ.2.70 కోట్లతో నిర్మించిన కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంకు మంత్రి ప్రారంభోత్సవం చేశారు. గంగారం మండలం బావురుగొండను సందర్శించి విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో గృహ జ్యోతి పథకాన్ని లబ్దిదారులు ఈసం నర్సయ్యకు జీరోబిల్‌ను స్వయంగా అందించారు. 73.72 లక్షలతో 350 పోల్స్ వేయడం జరిగిందని,7 ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటు చేశామని, 557 వ్యవసాయ కనెక్షన్లను సంవత్సర కాలంలో ఇవ్వడం జరిగిందని విద్యుత్ అధికారులు మంత్రికి వివరించారు. 35 లక్షలతో చేపట్టిన గంగమ్మ గుంపు రహదారికి మంత్రి శంకుస్థాపన చేశారు. చింతగూడెం వద్ద ఎస్టీ, ఎస్డీఎఫ్ నిధులు 2.40కోట్లతో చింతగూడెం నుండి జంగాలపల్లి వరకు రోడ్‌తో కూడిన బ్రిడ్జి పనులకు శంఖుస్థాపన చేశారు. కోమట్లగూడెంలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ మారుమూల ప్రాంతాలను సస్యశ్యామలం చేసేందుకు చెరువుల అభివృద్ధి, చెక్ డ్యామ్‌ల నిర్మాణాలకు కృషి చేస్తామని తెలిపారు. కోమట్లగూడెం గ్రామపంచాయతీలో 55లక్షలతో సిసి రోడ్ల నిర్మాణం చేపడుతున్నామన్నారు. కోదండ రామాలయంను సందర్శించి అభివృద్ధికి నిధులు కేటాయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఈఈ సురేష్, విద్యుత్ ఎస్ఈ నరేష్, డిప్యూటీ సిఈఓ నర్మద, పంచాయతీ అధికారి హరిప్రసాద్, ఎస్సి కార్పొరేషన్ ఈడీ బాలరాజు, ఎంపీడీవో అప్పారావు, ఎమ్మార్వో రాము, గంగారాం మండలాధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు, ఎంపీపీ సువర్ణపాక సరోజన జగ్గారావు, వైస్ఎంపీపీ ముడిగా వీరభద్ర, జెడ్పిటిసి ఈసం రామ సురేష్, ముడిగా విజయ్, కొమురయ్య, అశోక్ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పల్స్ పోలియో సద్వినియోగం చేసుకోవాలి





- డాక్టర్‌లు జి.రవి నాయక్, లలిత, రాజ్ కుమార్ జాదవ్

నవతెలంగాణ-మరిపెడ

మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో మార్చి 3న జరిగే పల్స్ పోలియోపై వైద్య సిబ్బందితో కలిసి మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో అవగాహన ర్యాలీ, మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ అప్పుడే పుట్టిన పిల్లల నుండి 5సంవత్సరాల లోపు పిల్లలందరికి రెండు చుక్కలు పోలియో వేయడం జరుగుతుందన్నారు. మన మండలంలో సుమారుగా 7,209 మంది పిల్లలకు మొత్తం 34 బూతులు అంగన్వాడీ, గ్రామపంచాయతీలలో, బస్టాండ్‌లలో ఒక మొబైల్ టీంతో ఆదివారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. అదేవిదంగా 4, 5న నాడు ఇంటి ఇంటికి తిరిగి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన డాక్టర్స్ డాక్టర్ స్వామి, సాయిశ్రీ, సిరి,ఝాన్సీ, తరణి, సూపెర్వైసోర్స్ కృష్ణ, శోభ, లక్ష్మి, ఏఎన్ఎంఎస్‌లు మోహినమ్మ, ఝాన్సీ, కీర్తి, రాములమ్మ, రోజమణి, అంగన్వాడీ టీచర్స్, ఆశ ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు : పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తొర్రూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ లలిత అన్నారు. శుక్రవారం తొర్రూరు కేంద్రంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తొర్రూరు, పెద్దవంగర మండలంలో పల్స్ పోలియో విజయవంతానికి 58 బూతులు ఏర్పాటు చేశామన్నారు. తొర్రూరు, పెద్దమందర బస్టాండ్లలో రెండు సెంటర్లు, మొబైల్ టీమ్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. 7వేల 358 మంది చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేయనున్నట్లు ఆమె తెలిపారు. ఎలాంటి ఆధారాలు లేకుండా రోడ్డు పక్కన గుడారాలు వేసుకుని జీవించే వారికి అవగాహన కల్పించామన్నారు.ఈకార్యక్రమంలో డాక్టర్ రూప,ఎమ్మెల్‌హెచ్‌పిలు రాజకుమార్, సాయి కుమార్, సూపర్వైజర్లు అనంతలక్ష్మి, జయమని, స్వర్ణకుమారి, పబ్లిక్ హెల్త్ నర్స్ సుందరి, ఆశా వర్కర్లు రేణుక, సమ్మక్క అరుణ తదితరులు పాల్గొన్నారు.

గార్ల : పోలియో నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రభుత్వ నోడల్ వైద్య అధికారి డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమ అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ నెల 3న ఆదివారం జరగనున్న జాతీయ పల్స్ పోలియో దినోత్సవం సందర్భంగా మండలంలో సుమారుగా 2 వేల మంది చిన్నారులకు తప్పకుండా పల్స్ పోలియో చుక్కలు వేసేలా వైద్య అధికారులు,సిబ్బంది కృషి చేయాలని చెప్పారు. ఈ సదస్సులో ఎంపిపి బట్టు నాగరాజు, జెడ్పీటీసి జాటోత్ ఝాన్సీలక్ష్మి, వైస్ ఎంపిపి కట్టె బోయిన శ్రీనివాస్, ఎంపిటిసిలు ధనియాకుల రాజకుమారి, మన్నెపల్లి సుగుణాదేవి,తహశీల్దారు రవీందర్, ఎంపిడివో మంగమ్మ, ఎంపివో రజని, వైద్య అధికారులు, అంగన్ వాడీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వికలాంగుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-గార్ల

వికలాంగులకు ఏ ప్రభుత్వం స్పష్టమైన కార్యచరణ ప్రకటించడం లేదని వెంటనే వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి జి.సక్రు అన్నారు. మండలంలోని చిన్న కిష్టాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన పెద్దకిష్టాపురం, చిన్న కిష్టాపురం, సత్యనారాయణపురం పంచాయతీల స్థాయి కార్యచరణ వికలాంగుల సదస్సులో ఆయన మాట్లాడారు. పాలక ప్రభుత్వాలు ఎన్ని మారిన వికలాంగుల సమస్యలు పరిష్కారం కావడం లేదని, వాగ్దానాలకే పరిమితమవుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. వికలాంగులకుఉద్యోగ అవకాశాలతో పాటు వికలాంగులకు నెలవారి పెన్షన్ మొత్తాన్ని పెంచాలని, అవసరం ఉన్న వారికి ప్రభుత్వ ఆసుపత్రిలో ఫీజియోథెరపీ క్యాంపులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగులకు గ్రామీణ ఉపాధి హామీ పనులలో వంద రోజులు పని కల్పించి, దినసరి వేతనం మొత్తాన్ని అదనంగా చెల్లించాలని, మూడు చక్రాల బ్యాటరీ ఛార్జింగ్ బండ్లను ప్రతి వికలాంగుడికి అందించాలని డిమాండ్ చేశారు. ఈ సదస్సులో దివ్యాంగులు నేతగాని ధర్మయ్య, గంగావత్ మాన్ సింగ్, బానోత్ కస్నా, కస్నా కుమార్, మోహన్, ఈరు, భద్రు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక చేయూత



నవతెలంగాణ-గార్ల

మండల కేంద్రంలోని మసీద్ సెంటర్ ఏరియాకు చెందిన గోపాలపురం శ్రీని వాసాచారి (49) ఇటీవల గుండె నొప్పితో మరణించగా 1988-89 సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు స్నేహితుడు కుటుంబానికి శుక్రవారం దశదిన కార్య క్రమానికి వస్తువుల రూపంలోను, కొంత నగదు ఆర్థిక సహాయం అందించారు. శ్రీనివాసాచారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆర్థిక సహాయం అందజేసిన వారిలో పూర్వ విద్యార్థులు పిడమర్తి ప్రసాద్, కత్తి కుమార్, తెల్ల బోయిన వెంకట రమణ, బండ్ల అప్పి రెడ్డి, మల్లికార్జున్, కాముని శ్రీను, ఉష, రాజ్య లక్ష్మి, కందునూరి కవిత, శ్రీను, వీరన్న, బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

పంచాయతీ కార్యదర్శుల ఫెడరేషన్ మండల నూతన కమిటీని శుక్రవారం డివిజన్ కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన మండలాధ్యక్షునిగా బానోతు శ్రీను, ప్రధాన కార్యదర్శిగా తాండాల ఆంజనేయులు, కోశాధికారిగా పిట్టల శేఖర్, అసోసియేట్ అధ్యక్షులుగా జె.శ్రావణి, జీ.నగేష్, ఉపాధ్యక్షునిగా కె.ప్రభు, సంయుక్త కార్యదర్శులుగా వై.అశోక్, సిహెచ్. సుమన్, మీడియా కోఆర్డినేటర్లుగా జి.రాజు, పి.కార్తీక్ గౌడ్‌లు ఎన్నికయ్యారు. ఈసీ మెంబర్లుగా చిత్రాంజలి నీరజ, శోభ, ఉపేందర్, ముక్తీశ్వర్, షరీఫ్,ఉష,మాధవి, అరుణ్ కుమార్‌లు నియమితులయ్యారు. నూతన కమిటీ ప్రతినిధులు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సిలార్ సాహెబ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. వారికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. నూతన అధ్యక్ష కార్యదర్శులు బానోతు శ్రీను, తాండాల ఆంజనేయులు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, నియామకానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.





కాలువ, సీసీ రోడ్ల పనులను పూర్తి చేస్తాం

- మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్

నవతెలంగాణ-నెల్లికుదురు

మండల కేంద్రంలోని ఇటీవల మృతి చెందిన మంచాల వెంకన్న, గొట్టిముక్కుల రామ్ రెడ్డి కుటుంబాలను మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ శుక్రవారం పరామర్శించారు. అనంతరం ముత్యాలమ్మ గుడి ఆలయం ప్రక్కన సైడ్ కాలువ సీసీ రోడ్డు ఏర్పాట్లకు ఆ పార్టీ మండలాధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్‌తో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి అభివృద్ధికి మృతి చెందిన వారు ఎంతగానో కృషి చేశారని, మృతి చెందిన కుటుంబాలకు ప్రతి ఒక్కరు అండగా ఉండాలని కోరారు. అనంతరం మండల కేంద్రంలోని ముత్యాలమ్మ ఆలయ ప్రక్కన ఆకుల రాములు నిమ్మకాయల వెంకటయ్య ఇంటికి వద్ద నుండి ముత్యాలమ్మ గుడి వద్ద వరకు సైడ్ కాలువ ఏర్పాటుచేసి సిసి రోడ్డు వేయాలని మాజీఉప సర్పంచ్ యాకన్న పులి వెంకన్న రత్నపురం యాకయ్యతో క్రాంతి రెడ్డి పులి శ్రీనుతో పాటు కొంతమంది గ్రామస్తులు కోరడంతో వెంటనే ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ స్పందించి ఆ ప్రాంతానికి వెళ్లి పరిశీలించినట్లు తెలిపారు. ఈ ఇండ్ల మధ్యలో సైడ్ కాలువలేక మీరు ఎక్కడికి ఆగి దోమలు విపరీతంగా ఉండి వర్షాకాలంలో నడవడానికి ఎంతో ఇబ్బంది ఉంటుందని, నీరు నిలిచి ఉండడంతో ఈ బజారులోని కుటుంబ సభ్యులు నడవడానికి ఎంతో ఇబ్బందిగా ఉందని ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్‌కు విన్నవించగా స్పందించి సీసీ కాలువ ఏర్పాట్లకు త్వరలోనే కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, నరసయ్య, యాకయ్య పాల్గొన్నారు.



మేడిగడ్డకు తరలిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-పెద్దవంగర

మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం మేడిగడ్డకు తరలి వెళ్లారు. కాళేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్ట్ పై కాంగ్రెస్ చేస్తున్న విమర్శలకు కౌంటర్‌గా బీఆర్ఎస్ ఛలో మేడిగడ్డకు పిలుపునిచ్చింది. అందులో భాగంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో మండలానికి చెందిన పలువురు ముఖ్య నాయకులు పెద్ద ఎత్తున మేడిగడ్డకు తరలివెళ్లారు. వెళ్లిన వారిలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఈదురు ఐలయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కేలిరెడ్డి సోమ నరసింహారెడ్డి, నాయకులు శ్రీరామ్ సుధీర్, దుంపల సమ్మయ్య, విశ్వనాథుల జ్ఞానేశ్వర్ చారి, రాసాల సమ్మయ్య, బొమ్మెరబోయిన రాజు యాదవ్, కనుకుంట్ల వెంకన్న, బానోతు సోమన్న, గుగులోత్ పటేల్ నాయక్, పసులేటి వెంకటరామయ్య, కూకట్ల వీరన్న, పులిగిల్ల కుమారస్వామి, దంతాలపల్లి నగేష్ తదితరులు ఉన్నారు.



న్యాయం చేయాలని రైతుల ఆందోళన..!

నవతెలంగాణ-మరిపెడ

వరి విత్తనంతో తీవ్ర నష్టం జరిగిందని రైతులు ఆందోళన చేశారు. శుక్రవారం మరిపెడ పట్టణ కేంద్రంలోని ఓ ఫెర్టిలైజర్ షాపు ముందు రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మహేంద్ర 606 సీడ్స్‌లో రైతులకు అన్యాయం జరిగిందని వారు ఆవేదన వ్యక్తంచేశారు. వరి వెన్ను శాతం చిన్నగా ఉందని ఒక బ్యాగుకు 40 బస్తాలు దిగుబడి వస్తాయని ఫెర్టిలైజర్ డీలర్ మాయ మాటలతో నమ్మించారని దీంతో మహేంద్ర 606 విత్తనాలను సూర్య తేజ ఏజెన్సీ ఫెర్టిలైజర్ షాపులో వరి విత్తనాలు కొనుగోలు చేసినట్లు రైతులు తెలిపారు. తీరా చూస్తే నాటుపెట్టిన నెల రోజులకే పొలం ఈనుతోందని, ఒక్క బ్యాగు విత్తనానికి కేవలం 20 బస్తాలు మాత్రమే దిగుబడి వచ్చే అవకాశం ఉందని దీంతో రైతు పెట్టిన పెట్టుబడులు కూడా రాని పరిస్థితి ఉందని రైతులు నిరాశ చెందారు. దీనిపై వ్యవసాయ శాఖ అధికారులను, సంబంధిత ఫెర్టిలైజర్ డీలర్‌ను సంప్రదించగా కంపెనీ ప్రాబ్లం అని మా దగ్గర ఎలాంటి ఇబ్బంది లేదని రైతులతో తెలిపారు. గతంలోనే దీనిపై అనుమానాలు ఉన్నాయని రైతులు ఆరోపిస్తూ గత పది రోజుల కిందట స్థానిక పోలీస్ స్టేషన్‌లో కంపెనీ పైన డీలర్ పైన కేసు పెట్టినట్టు రైతులు వెల్లడించారు. కేసు పెట్టి ఇన్ని రోజులు అవుతున్న ఎలాంటి చర్యలు లేవని అగ్రహ వ్యక్తం చేస్తూ ఆందోళన వ్యక్తం చేశారు.శాస్త్రవేత్తల పరిశోధన తర్వాతనే వాస్తవ వాస్తవాలు వెలుగులోకి వస్తాయని అప్పటిదాకా ఆగాలని వ్యవసాయ శాఖ అధికారి వీరా సింగ్ రైతులకు హామీ ఇవ్వడంతో వారి ఆందోళన విరమించారు. ఈ నిరసన కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, సందు అశోక్, వీరస్వామి, తదితర రైతులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ కార్యదర్శిగా నిరంజన్



నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కార్యదర్శిగా ఎస్.నిరంజన్ శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న కార్యదర్శి అనారోగ్యంతో మృతి చెందడంతో కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ గ్రేడ్-3 కార్యదర్శిగా పని చేస్తున్న నిరంజన్ ప్రమోషన్‌పై తొర్రూరు వ్యవసాయ మార్కెట్ గ్రేడ్-2 కార్యదర్శిగా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్ కమిటీ అభివృద్ధికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, వ్యాపారస్తులు వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు.

ఈనెల 3న చలో ఖమ్మం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

దోపిడీకి గురవుతున్న ప్రజలను ఐక్యం చేసి వర్గ పోరాటాలను తీవ్రతరం చేసే కృషిలో భాగంగా ఈనెల 3 నుంచి 5వరకు ఖమ్మం పట్టణంలో జరుగు మూడు విప్లవ సంస్థల ఐక్యత జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా)మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. శుక్రవారం కేసముద్రం మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై ప్రసంగించారు. విప్లవ ప్రజాస్వామిక వాదుల ఏకీకరణ అవసరమని అందులో భాగంగా సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా, పిసిసి సిపిఐ ఎంఎల్, సిపిఐ ఎంఎల్ ఆర్ఐ సంస్థలు ఒకటిగా ఏర్పడనున్నాయన్నారు.మోడీసర్కార్ అనుసరిస్తున్న ఆర్థిక,రాజకీయ,సామాజిక విధానాలపై చర్చించి భవిష్యత్తు ఉద్యమ కర్తవ్యాలను తీసుకొనటానికి జరుగు జాతీయ ఐక్యత మహాసభలను జయప్రదం చేయాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయటానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని లేదంటే ఉద్యమాలు తప్పవన్నారు. ఈసమావేశంలో కేసముద్రం సంయుక్త మండలాల కార్యదర్శి కె.భాస్కర్ రెడ్డి, సహాయ కార్యదర్శి పైనుల యాకయ్య, డివిజన్ నాయకులు ఆవుల కట్టయ్య, పివైఎల్ నాయకులు కోట గంగరాజు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని వెల్లికట్టే గ్రామంలో ఆరు వేల రూపాయల విలువ చేసే పరీక్షా సామాగ్రిని శ్రీ సాయిరాం కార్పొరేషన్ సభ్యుల సహకారంతో గ్రామంలో పదవ తరగతి చదివే విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవాలన్నారు. అలాగే మొదటి, రెండో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.

వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలంలోని ఇంటికన్నే గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామాధ్యక్షుడు రాజులపాటి మల్లయ్య కూతురు రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను మహబూబాబాద్ ఎమ్మెల్యే, మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ భూక్యా ఉమా-మురళీ నాయక్, మండలాధ్యక్షులు ఆల్లం నాగేశ్వర్ రావు, పీసీసీ సభ్యులు దస్రు నాయక్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ బండారు వెంకన్న,జిల్లా ఉపాధ్యక్షులు మహెందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సారయ్య, అల్లం వెంకన్న,యువజన కాంగ్రెస్ నియోజవర్గ ఉపాధ్యక్షుడు అల్లం గణేష్, పాలేపాక నాగరాజు, ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు వెంకన్న, బడవత్ సుమన్, బొడ విక్కి, హరి కృష్ణ, యశ్వంత్ గౌడ్, తండా వెంకన్న, రమేష్, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

ఎంపీపీ నాగరాజుకు సన్మానం

నవతెలంగాణ-గార్ల

ఇటీవల నూతనంగా ఎన్నికైన మండల ఎంపీపీ బట్టు నాగరాజును జెడ్పీటీసి జాటోత్ ఝాన్సీలక్ష్మీ, ఎంపిటీసిలు, మండల అధికారులు ఎంపీపీ చాంబర్‌లో శుక్రవారం శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు సమన్వయంతో పని చేసి మండల అభివృద్ధికి తోడ్పాటును అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు ధనియాకుల రాజకుమారి, మన్నెపల్లి సుగుణాదేవి, ఎంపీడీవో మంగమ్మ, ఎంపీవో రజని, ఎఈ కిషోర్ కుమార్, అధికారులు కిషన్ నాయక్, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మాళోత్ శివ, మండల నాయకులు ఈరు తదితరులు పాల్గొన్నారు.



'శ్రీపాదరావు జయంతిని విజయవంతం చేయాలి'

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ శాసన సభాపతి దుద్దిల్ల శ్రీపాదరావు 87వ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు శుక్రవారం ప్రకటనలో కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న శ్రీపాదరావు ఉత్సవాల్లో భాగంగా నేడు ఉదయం 10 గంటలకు మండల కేంద్రమైన తాడిచెర్ల మండల పరిషత్ కార్యాలయంలో శ్రీపాదరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, ఎంపీటీసీలు, మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, శ్రీపాదరావు అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

మహాదేవపూర్ :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ శాసన సభాపతి దుద్దిళ్ళ శ్రీపాదరావు 87వ జయంతి ఉత్సవాలను నేడు ఉదయం 10 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహిస్తున్నట్టు బి.రాణీబాయి రామారావు ఎంపీపీ ప్రకటనలో తెలిపారు. ప్రజాప్రతినిధులు, ఎంపీటీసీలు, మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, స్వర్గీయ శ్రీపాద రావు అభిమానులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-మహాదేవపూర్



మహాదేవపూర్ మండల కేంద్రంలో శుక్రవారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శంకరయ్య అధ్వర్యంలో శ్రీపాద రావు విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అకుతోట సుధాకర్, ఎస్సీ సెల్ మండల అద్యక్షులు లేతకారి రాజబాబు, యూత్ నాయకులు నవీన్, మాజీ సర్పంచ్ కోట సమ్మయ్య సీనియర్ నాయకులు వామన్‌రావు, రామారావు, కష్ణమూర్తి, యూత్ టౌన్ అధ్యక్షులు నయీమ్, యూత్ నాయకులు హరీష్, కష్ణ, మోహన్, స్వామి సమ్మయ్య, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

కట్టుదిట్టంగా పబ్లిక్ పరీక్షల నిర్వహణ



- ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రజా పాలన సేవా కేంద్రాలు
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

నవతెలంగాణ- ములుగు

ప్రశాంత వాతావరణంలో కట్టుదిట్టంగా పబ్లిక్ పరీక్షలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి డీజీపీ, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి ఇంటర్, 10వ తరగతి పరీక్షల నిర్వహణ, ప్రజా పాలన సేవా కేంద్రాల ఏర్పాటుపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. ములుగు జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, డీఆర్‌డీఓ శ్రీనివాస్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ... రాష్ట్రంలో ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయని, మార్చి 19 వరకు ఇంటర్ పరీక్షలు, మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు 10వ తరగతి పరీక్షలు నిర్వహిస్తారని అన్నారు. పరీక్ష కేంద్రాల లోపలికి సెల్ ఫోన్ అనుమతి లేదన్నారు. విద్యార్థులు సకాలంలో చేరుకునేలా బస్సు సర్వీసులు నడపాలని అన్నారు. అర్హులకు ప్రభుత్వం గ్యారెంటీ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజా పాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ఇందుకు అవసరమైన డాటా ఎంట్రీ ఆపరేటర్లను గుర్తించాలని అన్నారు. అవసర మైన కంప్యూటర్లు, ప్రింటర్ తదితర సామాగ్రి సిద్ధం చేసుకోవాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత అధికారులతో మాట్లాడారు. ప్రతి పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్‌లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని ఆదేశించారు. ఇంటర్, 10వ తరగతి పరీ క్షలు జిల్లాలో సమర్థవంతంగా జరిగేలా చర్యలు తీసుకో వాలని తెలిపారు. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా కోసం లబ్ధి దారుల ఎంపికకు మార్గదర్శకాలు జారీ చేసిందని అన్నారు. తెల్ల రేషన్ కార్డు, ఆధార్ సంఖ్య, గ్యాస్ కనెక్షన్ నెంబర్, విద్యుత్ మీటర్ నెంబర్ ప్రజా పాలన



దరఖాస్తుల్లో సమర్పించిన వారందరికీ పథకాలు అమలు అవుతాయని అన్నారు. ఇప్పటి వరకు సదరు సమాచారం ప్రజాపాలన దరఖాస్తులలో సమర్పించని వారు ప్రజా పాలన సేవా కేంద్రాలలో తమ వివరాలు అప్డేట్ చేసుకునేలా చర్యలు చే పట్టాలని తెలిపారు. జిల్లాలో ప్రతి ఎంపీడీవో కార్యాలయం లో ప్రజాపాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి పానిని, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వర్లు , డీఎస్పీ రవీందర్, జెడ్పీ డిప్యూటీ సీఈఓ రమాదేవి, జిల్లా రవాణా అధికారి సిరజ్ ఉర్ రహమాన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పోలియో నిర్మూళనకు పాటుపడాలి

డీఎంహెచ్ఓ అల్లెం అప్పయ్య



నవతెలంగాణ -ములుగు

పోలియో నిర్మూళనకు పాటుపడాలని డీఎంహెచ్ఓ అల్లెం అప్పయ్య పిలుపునిచ్చారు. మార్చి 3న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. శుక్రవారం డీఎంహెచ్ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేస్తారని అన్నారు. రొటీన్ ఇమ్యునైజేన్‌కు అదనంగా పోలియోచుక్కలు వేస్తున్నట్టు తెలిపారు. జిల్లాలో ఐదు సంవత్సరాల లోపు పిల్లలు 22891 మంది ఉన్నారని, వారందరికీ 312 పోలియో సెంటర్ల ద్వారా పోలియో చుక్కలు వేస్తామని అన్నారు. 10 ట్రాన్సిట్ పాయింట్స్ పనిచేస్తుంటాయని బస్టాండ్లలో 24 గంటలు అందుబాటులో ఉంటాయని అన్నారు. 15 మొబైల్ టీంల ద్వారా ఐదు సంవత్సరాల లోపు పిల్లలను గుర్తించి పోలియో చుక్కలు వేస్తామని తెలిపారు. రెండవ రోజు, మూడవ రోజు ఇంటింటికి వైద్య సిబ్బంది సందర్శిస్తూ పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. జిల్లాలో నూటికి నూరు శాతం పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దీనికి లైన్ డిపార్ట్మెంట్ ఐసిడిఎస్, ఎలక్ట్రిసిటీ, పంచాయతీరాజ్, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, అనధికారులు అందరూ సహకరించాలని కోరారు.

కాంగ్రెస్ పార్టీలోకి గులాబీ సింగిల్ విండోడైరెక్టర్లు



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బీఆర్ఎస్‌కు చెందిన వైస్ చైర్మెన్ మల్కా ప్రకాష్ రావు, సింగిల్ విండో డైరెక్టర్ బానోతు సర్వీనాయక్ గురువారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి దుద్దిళ్ల కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం డైరెక్టర్లు మంత్రిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్లు ఇప్ప మొండయ్య, వొన్న తిరుపతిరావు పాల్గొన్నారు.

చిట్యాల తహసీల్ధార్‌గా మహమ్మద్ ఖాజా మొహియొద్దిన్



నవతెలంగాణ-చిట్యాల

మండల నూతన తహసీల్ధార్‌గా మహమ్మద్ ఖాజా మొహియొద్దిన్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల చిట్యాలలో నూతనంగా విధులు నిర్వహించిన ప్రహ్లాద్ బదిలీపై మహాదేవపూర్ మండలానికి వెళ్లారు. ప్రస్తుతం నూతనంగా బాధ్యతలు చేపట్టిన తాసిల్దార్ మొహియొద్దిన్ ఏటూరునాగారం నుంచి వచ్చినట్లు తెలిపారు. నూతన తాసిల్దార్‌కు డిప్యూటీ తాసిల్ధార్‌ను శివతేజ, ఏఎస్‌వో సాయి కిరణ్, సీనియర్ అసిస్టెంట్ సాయి జయంత్, అసి స్టెంట్లు శశి, ప్రేమ్, దేవేందర్, సిబ్బంది కలిసి పుష్పగుచ్ఛంతో స్వాగతించారు.

మహాదేవపూర్ తహసీల్ధార్‌గా ప్రహ్లాద్ రాథోడ్



నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండల నూతన తహసీల్దార్‌గా ప్రహ్లాద్ రాథోడ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కొమురం భీం జిల్లాలోని తిర్యాని మండలంలో ఆయన తహసీల్ధార్‌గా విధులు నిర్వర్తిస్తూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు బదిలీపై వచ్చారు. డిప్యూటీ తహసీల్ధార్ కష్ణ ఆయనకు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్

నవతెలంగాణ-మహాదేవపూర్



సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ కోరారు. మహాదేవాపూర్ మండల కేంద్రం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆర్బీఐ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్థిక అక్షరాస్యతపై నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. విద్యార్థులు డబ్బుల విషయంలో అత్యాశకు పోయి సమ స్యలు కొనితెచ్చుకోవద్దన్నారు. అపరిచిత వ్యక్తుల సెల్‌ఫోన్ మెసేజ్‌లకు స్పందించొద్దని సూచించారు. ఆర్థిక అక్షరాస్యత, డబ్బుల పొదుపుపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని చెప్పారు. తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ డబ్బుల పొదుపు, డిపాజిట్లు, ఆర్థిక అక్ష రాస్యతపై అవగాహన కల్పించారు. వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ , కామర్స్ హెచ్‌ఓడి పరశరామ్, ఉపాధ్యాయులు, సీఎఫ్ఎల్ కౌన్సిలర్‌లు బాలకష్ణ, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

అవినీతి లేని పాలన అందిస్తాం : ఎమ్మెల్యే జీఎస్సార్



నవతెలంగాణ-రేగొండ

అవినీతి లేని పాలనను అందిస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఎంపీపీ పున్నం లక్ష్మీ రవి ఆధ్వర్యంలో రేగొండ, గోరుకొత్తపల్లి మండలాలలోని పలు గ్రామాలకు చెందిన 151మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై చెక్కులను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమా వేశంలో సత్యనారాయణరావు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. గత పాలకుల కంటే భిన్నంగా అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిస్తామని తెలిపారు. ఎవరు కూడా ఒక్క రూపాయి ఖర్చు పెట్టకుండా ప్రభుత్వ పథకాలు అందిస్తామన్నారు. ఎవరు అవినీతికి పాల్పడ్డ తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. వర్షాకాలంలో భారీ వర్షాలకు తెగిన చెరువులకు, కుంటలకు మరమ్మత్తులు చేసేందుకు నిధులు మంజూరు చేయించానని తెలిపారు. వచ్చే వర్షాకాలం సీజన్ లోపు మరమ్మత్తు పనులు అన్ని చేపిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ జిల్లా వైద్యశాలలో 16 కోట్ల రూపాయలతో మిషనరీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మీ రవి, తాసిల్దార్ లు సత్యనారాయణ స్వామి, వీరభద్రం, ఎంపీడీవో వెంకటేశ్వర్లు ఎంపీటీసీలు సుమలత బిక్షపతి, దుగ్యాల సునీత రాజేశ్వరరావు, శ్రీధర్ గౌడ్, పిఆర్ ఏఈ సతీష్ బాబు, ఎంపీఓ రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్పత్తి లక్ష్యంలో సాధించింది 92శాతం...

- రూ.403 కోట్ల నష్టాలలో భూపాలపల్లి ఏరియా
- ఇన్‌చార్జి జీఎం వెంకటయ్య



నవతెలంగాణ -కోల్‌బెల్ట్

భూపాలపల్లి ఏరియా ఫిబ్రవరి నెల ఉత్పత్తి లక్ష్యం 4,43,000 టన్నులు కాగా 4,08,070 టన్నులతో 92శాతం ఉత్పత్తి సాధించిందని, 83శాతం రవాణా లక్ష్యాన్ని సాధించగా , 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఫిబ్రవరి వరకు ప్రోగ్రెసివ్ 69 శాతం ఉత్పత్తి సాధించిందని ఇన్‌చార్జి జీఎం బండి వెంకటయ్య వెల్లడించారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జీఎం కార్యాలయంలో ఉత్పత్తి, ఉత్పాదకతపై జరిగిన నెలవారి సమీక్షలో ఆయన మాట్లాడారు. భూపాలపల్లి ఏరియా జనవరి వరకు రూ.403 కోట్ల నష్టాలలో ఉన్నదని, ఇందుకు భూగర్భ గనులలో ఉత్పత్తి వ్యయం పెరగడం, అనుకున్న మేర ఉత్పత్తి రాకపోవడం, యంత్రాల పని తీరు, బాటమ్ యాష్, ఇసుక కొరత నష్టాలకు, ఉత్పత్తి వెనుకబాటు కారణాలుగా పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఈ సమస్యలన్నిటిని అధిగమించి ఉత్తమ ఫలితాలు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగింపు వరకు 35 లక్షల టన్నుల మార్కును చేరుకుంటామని, వచ్చే ఆర్థిక సంవత్సరంలో సులభంగా 40 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. గత ఆర్థిక సంవత్సరం కంటే ఈ ఆర్థిక సంవత్సరంలో 100 కోట్ల పైచిలుకు నష్టాన్ని తగ్గించగలిగామని పేర్కొన్నారు. కేవలం ప్రభుత్వ రంగ సంస్థ కాబట్టి లాభాపేక్షే కాకుండా ప్రజా ప్రయోజనాలు దష్టిలో పెట్టుకొని కార్యకలాపాలు సాగిస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో ఎస్.జోతి ఏజీఎం, అజ్మీర తుకారాం డీజీఎం (పర్సనల్), సురేఖ ఫైనాన్స్ మేనేజర్, శ్యాం ప్రసాద్ డివైపిఎం, కమ్యూనికేషన్ సెల్ కోఆర్డినేటర్ ఉత్తమ్ తదితరులు పాల్గొన్నారు.

మాదిగ అమర వీరుల దినోత్సవం



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పస్రా ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు తోకల రాంబాబు ఆధ్వర్యంలో ఏసీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధనఅమరవీరుల దినోత్సవం నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు, రాష్ట్ర ఇన్‌చార్జి ఇరుగు పైడి హాజరై అమర వీరులకు నివాళులు అర్పించారు. అనంతరం పైడి మాట్లాడుతూ... వర్గీకరణ ఉద్యమంలో అశువులు బాసిన అమరవీరుల ఆశయాల సాధనకు ముందుకు సాగుతామని అన్నారు. త్వరలోనే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ తుది ఫలితం అందుతుందని ఆకాంక్షించారు. అనంతరం మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు మడి పెల్లి శ్యాంబాబు మాట్లాడుతూ... అమరుల ఆశయ సాదనకు ఎస్సీ వర్గీకరణ ఉద్యమాన్ని ఉదతం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ దుర్గారావు, ఎనగందుల మొగిలి, వేల్పుల సాంబయ్య, పసుల అమ్మయ్య, పసుల భద్రయ్య, సుంచుయాకూబ్, మడిపెల్లి ఎల్ల స్వామి,మునిగాల సాంబయ్య, సన్నీ, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభతోనే గుర్తింపు



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

ప్రతిభతోనే గుర్తింపు లభిస్తోందని పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొయ్యడ సురేందర్ అన్నారు. శుక్రవారం మండలంలోని రామన్నగూడెం పాఠశాలలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జీవ శాస్త్రం, గైడ్ టీచర్ శ్యాంసుందర్‌రెడ్డిని శుక్రవారం ఆ పాఠశాల ఆవరణలో పీఆర్‌టీయూ నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ ఏటూరునాగారం మండలం రామన్నగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఇటీవల విజయవాడలో 35వ సౌత్ ఇండియా సైన్స్ ఫెస్టివల్ కార్యక్రమం వెళ్లి జాతీయ స్థాయికి ఎంపికవవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. శ్యాంసుందర్‌రెడ్డిని విద్యార్థుల భవిష్యత్‌కు బాట వేశారన్నారు. 9వ తరగతికి చెందిన మైథిలి, రక్షితలు మంచి ప్రతిభ కనబర్చారని కొనియాడారు. కార్యక్రమంలో హెడ్మాస్టర్ కొయ్యడ మల్లయ్య పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు రౌతు రాజు, వెంకటరమణ, సూర్యనారాయణ, రమాదేవి, రాంబాబు, వెంకట్ పాల్గొన్నారు.

కేటీఆర్‌కు నాయకుల ఘన స్వాగతం

నవతెలంగాణ-గణపురం



మేడిగడ్డను పరిశీలిచేందుకు బయలుదేరిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్‌కు శుక్రవారం గాంధీనగర్ గ్రామంలో బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. హైదరాబాద్ నుంచి ప్రత్యేక బస్సులో బయలుదేరిన మాజీ మంత్రులు నాయకులకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పోలుసాని లక్ష్మీ నరసింహారావు, మాజీ సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రరెడ్డి, ఎంపీటీసీ మంద అశోక్‌రెడ్డి, చెన్నూరి రమాదేవి, మధుకర్, మాజీ సర్పంచులు నడిపల్లి మధుసూదన్‌రావు, పోతర మల్లికార్జున్, గాజర్ల చింటు, తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్‌కు ఘన స్వాగతం

నవతెలంగాణ-రేగొండ

కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్, బీజేపీ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టేందుకు మేడిగడ్డకు వెళ్తున్న కేటీఆర్‌కు శుక్రవారం రేగొండ మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు స్వాగతం పలికారు. చలో మేడిగడ్డ కార్యక్రమాన్ని పురస్కరించుకొని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు నాయకులతో కలిసి మేడిగడ్డకు వెళ్తుండగా మండల కేంద్రంలో గోరి కొత్తపల్లి, రేగొండ మండలాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు స్వాగతం పలికారు. కాగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డితో కలిసి కేటీఆర్ అభివందనం చేశారు. అనంతరం కొంతమంది నేతలు మేడిగడ్డకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అంకం రాజేందర్, మటిక సంతోష్, నాయకులు పాతపెల్లి సంతోష్, అమ్ముల రాజయ్య, కానుగంటి శ్రీనివాస్, రఘుసాల తిరుపతిరావు, ఎండి హమీద్, సుదరబోయిన విష్ణు, లెంకల రాజిరెడ్డి, ఈర్ల సదానందం, సుర నర్సింగరావు, తది తరులు పాల్గొన్నారు.

తాడిచెర్ల పీఏసీఎస్ వైస్ చైర్మెన్‌పై అవిశ్వాసం ?

చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు ఎవరిని వరించునో ?

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండల కేంద్రమైన తాడిచెర్ల వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం వైస్ చైర్మెన్ మల్కా ప్రకాష్‌రావుపై సింగిల్ విండో డైరెక్టర్లు బొమ్మ రమేష్ రెడ్డి, సుంకు రాము, మాచెర్ల సురేష్ తదితరులు అవిశ్వాసం పెట్టేందుకు ప్రత్యేక ప్రణాళికల తయారు చేసుకొని శుక్రవారం అవిశ్వాస తీర్మాన పత్రాన్ని భూపాలపల్లి డీఎస్ఓ శైలజకు అందజేశారు. నిన్న పీఏసీఎస్ చైర్మన్ చెప్యాల రామరావుపై కొందరు డైరెక్టర్లు, నేడు వైస్ చైర్మెన్ మల్కా ప్రకాష్ రావుపై మరికొందరు వెనువెంటనే అవిశ్వాలు పెట్టడంపై మండలంలో రాజకీయపరిణామాలు రసవత్తరంగా మారాయి. దీంతో చైర్మెన్, వైస్ చైర్మెన్ పదవులు ఎవరిని వరించునో ? అనే ఉత్కంఠ నెలకొంది.

ఇంకా ఏడాది పదవీ కాలం...

ఫిబ్రవరి 15-2020న పీఏసీఎస్ ఎన్నికలు జరుగగా 13మంది డైరెక్టర్లు ఎన్నికయ్యారు. రామారావు, ప్రకాష్‌రావు ఇద్దరు బీఆర్ఎస్‌కు చెందినవారు చైర్మన్ పదవులు చేపట్టారు. చైర్మన్ పదవీకాలం ముగియడానికి ఇంకా ఏడాది కాలం ఉండడంతో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎలాగైనా పిఏసిఎస్ పీఠాన్ని కాంగ్రెస్ నాయకులు తమ ఖాతాలో వేసుకోవడానికి పలుమార్లు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ డైరెక్టర్ల మద్దతుతో రహస్యంగా భేటీ అయ్యారు. కాంగ్రెస్ డైరెక్టర్లకు బీఆర్ఎస్ డైరెక్టర్లు మద్దతు ఇచ్చేలా ఒకతాటిపైకి తీసికొచ్చినట్లు తెలుస్తున్న నేపథ్యంలో వైస్ చైర్మన్‌పై అవిశ్వాసం పెట్టడం దేనికి దారితీస్తుందో వేచి చూడలసిందే. పీఏసీఎస్ చైర్మన్ పదవీకాలం మరో ఏడాది ఉండగా కాంగ్రెస్ కు చెందిన డైరెక్టర్లలో చైర్మన్,వైస్ చైర్మన్ పదవులు ఎవరిని వరిస్తాయో అనే ఉత్కంఠ కొనసాగుతోంది.

బీజేపీ ములుగు మండల అధ్యక్షునిగా గాదం కుమార్

నవతెలంగాణ - ములుగు



భారతీయ జనతా పార్టీ ములుగు మండల నూతన అధ్యక్షునిగా బీజేపీ సీనియర్ నాయకుడు గాదం కుమార్ ఎన్నికయ్యారు. పార్టీ కార్యాలయంలో శుక్రవారం జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం నియామకపు ఉత్తర్వులు అందించారు. అనం తరం బలరాం మాట్లడుతూ సుదీర్ఘకాలంగా బిజెపిలో క్రియాశీ లకంగా వ్యవహరిస్తూ పార్టీ ఎదుగుదలకు కషి చేశాడని, వార్డు సభ్యునిగా ప్రజలకు సేవలందించారన్నారు. కుమార్ మాట్లడుతూ బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షుడితో పాటు పార్టీ శ్రేణులకు, కార్యకర్తలకు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, జిల్లా ఉపాధ్యక్షులు భూక్య జవహర్ లాల్, జిల్లా కార్యాలయ కార్యదర్శి చల్లూరి మహేందర్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు జినుకల కష్ణకర్, జిల్లా ప్రచార కార్యదర్శి రవి రెడ్డి, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

11న ఉద్యమకారుల ఫోరం రాష్ట్రస్థాయి సమావేశం

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఈనెల మార్చి 11న హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో టియూఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించే తెలంగాణ ఉద్యమకారుల సభను తెలంగాణ ఉద్యమ కారులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని టీయూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలోజు సత్యనారాయణ, రాష్ట్ర ప్రచార కార్యదర్శి, మండల అధ్యక్షులు ముడితనపెల్లి ప్రభాకర్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని తాడిచర్లలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారు లను కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించడం పట్ల టీయూఎఫ్ ఫోరం తరపున ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. 2001 నుండి తెలంగాణ ఉద్యమంలో పాల్గొని అక్రమ కేసులు, బైండోవర్సే కాకుండా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి గుర్తించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ జిల్లా ఉపాధ్యక్షులు బోయిని రాజయ్య యాదవ్, మండల ప్రదాన కార్యదర్శి బూడిద సతీష్, తెలంగాణ ఉద్యమ కారులు చొప్పరి రాజు, షేక్ చాంద్ పాషా, తోకల గణేష్, మీనుగు నాగేష్, కోండ్ర సారయ్య, ముద్రవేణి కిష్టయ్య, బండారి యశోద, బండారి శంకరయ్య, ఊట్నూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

6

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

హనుమకొండ

శనివారం | మార్చి 02, 2024 | www.navatelangana.com

మంత్రి సురేఖను మర్యాదపూర్వకంగా కలిసిన టీఎన్‌జీఓస్

నవతెలంగాణ-సుబేదారి



రాష్ట్ర దేవాదాయ అటవీ శాఖ మాత్యులు కొండా సురేఖను హనుమకొండ జిల్లా టీఎన్‌జీఓస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ అధ్వర్యంలో ఉద్యోగ సంఘాల నేతలు మర్యాదపూర్వకంగా కలిసి ఈనెల 6న ఆర్ట్స్ కళాశాల ఆడిటోరియంలో జరిగే స్టాండింగ్ కౌన్సిల్ సమావేశానికి హాజరు కావాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ మాట్లాడుతు ఆరవ తేదీన జరిగే స్టాండింగ్ కౌన్సిల్ సమావేశానికి జిల్లా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరు అవుతారని అట్టి సమావేశం లో ఉద్యోగులకు సంబంధించిన పలు తీర్మానాలను చేయడం జరుగుతుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య,కేంద్ర సంఘం నేతలు శ్యామ్ సుందర్, భూక్యా రాము నాయక్, మోయిజ్, లక్ష్మి ప్రసాద్, సలీం, రాజేష్ ఖన్నా, పథ్వి, నవీన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పేరుకే పెద్ద జంక్షన్ సౌకర్యాలు శూన్యం



నవతెలంగాణ-ఆత్మకూరు

మండలంలోని గుడెప్పాడ్ జంక్షన్ పేరుకే పెద్ద ప్రాయాణాల సౌకర్యాలు శూన్యం. జాతీయ రహదారి 163 వ పై గూడెప్పాడ్ జంక్షన్ ఉంది. హైదరాబాద్ ,వరంగల్ నుండి ఈ జంక్షన్ మీదుగా పరకాల భూపాల్ పల్లి ,కాళేశ్వరం, ఇటు ములుగు ,ఏటునాగారం మంగపేట, మణుగూరు, భద్రాచలం, వైపు వేల సంఖ్యలో ప్రయాణికులు వెళుతుంటారు. గూడెప్పాడ్ జంక్షన్ వద్ద ప్రయాణికుల సౌకర్యార్థం బస్సు సెంటర్, మరుగు దొడ్లు లేకా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతూ ఎండలో ఎండుతు, వానకు తడుస్తూ ప్రయాణిస్తూ ఉంటారు. గత 30 సంవత్సరాల క్రితం బస్టాండు నిర్మించబడింది అది ప్రస్తుతం శిథిలా వ్యవస్థకు చేరి పూర్తిగా ధ్వంసం అయింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పాలకులు చొరవ చూపి జాతీయ రహదారి ప్రయాణికుల సౌకర్యం గూడెప్పాడ్ జంక్షన్ లో వెంటనే బస్సు షెల్టర్, మరుగుదొడ్లు నిర్మించాలని ప్రజలు ప్రయాణికులు ప్రభుత్వాన్ని కోరారు.

కాంగ్రెస్‌ను ప్రజలు విశ్వసించరు

నవతెలంగాణ-పరకాల

కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు విశ్వసించే పరిస్థితిలో లేరని బీజేపీ రాష్ట నాయకులు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి అన్నా రు. శుక్రవారం పట్టణంలోని నిర్వమించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ముచ్చటగా మూడోసారి బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీనే ప్రధానిగా ప్రజలు కోరుకుంటున్నారని అందుకు తగినట్టుగా కేంద్రంలో 400 స్థానాలు పైగా బిజెపి పార్టీ గెలిచే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలి అన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు ధర్మారావు, కొండేటి శ్రీధర్, నాయకులు డాక్టర్ కాళీప్రసాద్, డాక్టర్ విజయ్ చందర్ రెడ్డి, డాక్టర్ సంతోష్ కుమార్, మార్త బిక్షపతి, రాజభద్రయ్య, పూర్ణచారి తదితరులు పాల్గొన్నారు.

శివాలయ పునర్నిర్మాణ మహోత్సవం

నవతెలంగాణ-దామెర

దామెర మండల కేంద్రంలో అతిపురాతనమైన శివాలయ పునర్నిర్మాణ ప్రతిష్టాపన మహొూత్సవం మూడు రోజులు జరుగునున్న నేపథ్యంలో మొదటిరోజు గణపతి పూజ, కుంకుమార్చన మొదలైన పూజాది కార్యక్రమాలను వేదపండితులు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో భక్తులు అధికసంఖ్యలో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

సీఐని కలిసిన మాజీ సర్పంచ్

నవతెలంగాణ-శాయంపేట



శాయంపేట సర్కిల్ సిఐగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన పి.రంజిత్‌రావును శుక్రవారం మాజీ సర్పంచ్ కందగట్ల రవి, ఎంపీటీసీ బాసాని చంద్రప్రకాష్ మర్యాదపూర్వకంగా కలిసి చేనేత వస్త్రాలతో సత్కరించారు. పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కొత్తగా విధుల్లో చేరిన ఎంపీడీవో ఫణిచంద్రను కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గజ్జి ఐలయ్య, పీఏసీఎస్ డై రెక్టర్ కందగట్ల ప్రకాష్, నాయకులు బాసాని లక్ష్మీనారాయణ, బూర కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పేద ప్రజల అభివృద్ధి పార్టీ : ఎమ్మెల్యే రేవూరి



నవతెలంగాణ-పరకాల

కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల అభివద్ధి పార్టీ అని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే మొలుగురి బిక్షపతి ఆధ్వర్యంలో బిజెపి, టీఆర్ఎస్ పార్టీలో నుండి సుమారు 200 మంది పైగా కాంగ్రెస్ పార్టీలో చేరుతుండడంతో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి స్వాగతించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నిరంతరం పేద ప్రజల అభ్యున్నతి కోసమే పాటుపడుతుందన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో కేంద్రంలో అధికారాన్ని చేపట్టేలా రాష్ట్రంలో 17 స్థానాలు గాను 17 స్థానాలను గెలిచేలా ప్రతి కార్యకర్త సైనికుల కృషి చేయాన్నారు. ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు కచ్చితంగా ఉంటుందని కార్యకర్తలకు అండగా ప్రభుత్వం ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దొమ్మటి సాంబయ్య, కటుకూరి దేవేందర్‌రెడ్డి, దేవేందర్ గౌడ్, కొయ్యడ శ్రీనివాస్,, కొలుగూరి రాజేశ్వరరావు, రబ్బాని కౌన్సిలర్ పంచగిరి జయమ్మ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు .

సమాజ వీర చైతన్య మూర్తులు మహిళలే .

సమాజంలో వీర చైతన్య మాతమూర్తులుగా మహిళలకు ఎంతో గౌరవం ఉంటుందని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. మార్చి 8న ప్రపంచ మహిళల దినోత్సవం పురస్కరించుకొని మార్చి 1 నుండి మహిళ దినోత్సవ వారోత్సవాలను ఐసిడిఎస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా వారోత్సవ మహిళ దినోత్సవాలను అంగరంగ వైభవంగా జరుపుకోవాలని అన్నారు. మహిళలు ఎక్కడైతే గౌరవించబడతారో అక్కడ అభివద్ధి జరుగుతుందని అన్నారు. ప్రపంచంలో మహిళ శక్తి ఎంతో గొప్పనైన శక్తి అని ఆ శక్తికే ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఆర్థికంగా అభివద్ధి సాధించాలంటే కేవలం మహిళతోనే సాధ్యమవుతుందని అన్నారు. మహిళల ఆర్థిక అభివద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధతో మహిళ బ్యాంకుల అభివద్ధికి పాటుపడతానని అన్నారు .

అనంతరం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో వద్ధులకు, వికలాంగులకు, చెవిటి వారికి వీలు చైర్‌లను, కర్రలను, చెవి మిషన్లను అందజేశారు. అనంతరం మహిళల అభివద్ధికి పాటుపడుతున్న అంగన్వాడీ టీచర్లను ,సిబ్బందిని ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణ సాధనే మాదిగ అమరులకు నిజమైన నివాళి

నవతెలంగాణ-హనుమకొండ



ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్దత సాధించి మాదిగ అమరులకు నిజమైన నివాళులు అర్పిస్తామని ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద కుమార్ మాదిగ అన్నారు. మాదిగ అమరవీరుల సంస్మరణ కార్యక్రమం అంబేడ్కర్ కూడలిలో శుక్రవారం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంద కుమార్‌మాదిగ మాట్లాడుతూ జాతి అస్థిత్వం కోసం, ఆత్మగౌరవం కోసం, హక్కుల కోసం తణప్రాయంగా ప్రాణాలు అర్పించిన వీరులు ఎల్లపుడూ మాదిగ ప్రజల గుండెల్లో నిలిచి ఉంటారని అన్నారు. సుప్రీంకోర్టులో జరిగిన విచారణ అలాగే ఎస్సీ వర్గీకరణ కోసం ప్రధానమంత్రి ప్రత్యేక చొరవ చూపిన నేపథ్యంలో విజయ పిలుపు కోసమే మాదిగలు ఎదురు చూస్తున్నారన్నారు. ఎస్సీ వర్గీకరణను సాధించి మాదిగ అమరవీరులకు ఘన నివాళులు తెలుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జాతీయ నాయకులు వేల్పుల సూరన్న కాపు, రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్ను దినేష్‌మాదిగ, మంద రాజు మాదిగ, జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ, ఎంఈఎఫ్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంద చిన్న రాజుమాదిగ, చేతల్ల శివ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రేణుకుంట్ల ఉమ మహేష్‌మాదిగ, అక్కేనకుంట వెంకట స్వామి మాదిగ, రాజరపు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్‌పీఎస్ టీఎస్ ఆధ్వర్యంలో....

ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ ఉద్యమంలో మిలిటెంట్ ఉద్యమాలు చేసి తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మాదిగ అమరులకు హనుమకొండ జిల్లా కేంద్రంలోనీ బిఆర్ అంబేద్కర్ సెంటర్ లో మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎమ్మార్పీఎస్ టీఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు రాజేష్ ఖన్నా అధ్వర్యంలో ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మేడ స్వామి, దేవరకొండ సదానందం, సిలివేరు సుధాకర్, జిల్లా నాయకులు జన్ను సంజీవ్, కొడవటి తిరుపతి, గిన్నారపు అనిల్ కుమార్, ఆరూరి రాకేష్, మహేందర్, సుదన్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల ఆశయాలు కొనసాగిస్తాం

కమలాపూర్ : ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన మాదిగ అమరవీరుల ఆశయలను కొనసాగిస్తామని ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకిల్ల రాజు మాదిగ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పొడేటి రాజు మాదిగ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకోని మాదిగ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పొడేటి భిక్షపతి మాదిగ, ఇంజపల్లి రామస్వామి, శ్రీనివాస్, పొడేటి అశోక్, భూమయ్య, చిలువేరు కుమార్ మాదిగ, పొడేటి సర్వేశ్వర్ మాదిగ, కొలిపక లింగయ్య, రవి, కుమార్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయం : పీఆర్‌టీయూ

నవతెలంగాణ-నడికూడ

ఉపాధ్యాయుల సంక్షేమమే పీఆర్‌టీయూ ధ్యేయమని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా అధ్యక్షులు మందల తిరుపతిరెడ్డి ఉపాధ్యాయుల సంక్షేమ నిధి బాండ్లను నడికుడ మండల శాఖ అధ్యక్షులు అచ్చ సుదర్శన్, ప్రధాన కార్యదర్శి కటుకోజ్వల సతీష్ కు అందజేశారు. ఈ బాండ్ పేపర్లను పీఆర్‌టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సంక్షేమ నిధి బాండ్ పేపర్లను హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పలిత శ్రీహరి మండలంలోని ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు నందికొండ రఘోత్తమ్ రెడ్డి, ఉపాధ్యాయులు భద్రయ్య, రామయ్య, కోటేశ్వర్, జగదీశ్వర్, రాజేందర్, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

చిత్రలేఖనంలో ఆకట్టుకున్న విద్యార్థులు

నవతెలంగాణ-శాయంపేట



మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు శుక్రవారం చిత్రలేఖనం పోటీలు నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని చిత్రాలు గీసి ఆకట్టుకున్నారు. విద్యార్థులలో దాగివున్న సజనాత్మకతను వెలికి తీయడానికి ఈ పోటీలు నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సుభాషిని దేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు శాయంపేటలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో శనివారం తెలంగాణ కార్మిక శాఖ, సిఎస్సి హెల్త్ కేర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు డిస్టిక్ కోఆర్డినేటర్ ఇల్లందుల రవితేజ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో అన్ని రకాల వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తామని, లేబర్ కార్డు, ఆధార్ కార్డు తో సంప్రదించి ఆరోగ్య శిబిరంలో ఉచిత వైద్య పరీక్షలు చేసుకోవాలని ఆయన కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
7
మహబూబాబాద్
శనివారం | మార్చి 02, 2024 | www.navatelangana.com

సీసీ రోడ్లకు శంకుస్థాపన



నవతెలంగాణ-మరిపెడ

డోర్నకల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్ కృషితో మారుమూల తండాలకు సిసి రోడ్లు మంజూరైనట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాలోత్ బిక్ నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని భుక్యా తండ గ్రామ పంచాయతీ పరిధిలోని మాలోత్ తండాలో 10 లక్షల రూపాయలతో సిసి రోడ్డు అంతర్గత రోడ్ల నిర్మాణానికి పనులు ప్రారంభించారు. గత బీఆర్ఎస్ పాలనలో మా తండా ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని రెడ్యానాయక్ కావాలని అభివృద్ధిని తొక్కి పెట్టారని బిక్ నాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాలోత్ తండా కాంగ్రెస్ నాయకులు జరుపుల మంగీలాల్ నాయక్, జరుపుల రామన్న నాయక్ మాలోత్ కిషన్ నాయక్, జరుపుల కళ్యాణ్ నాయక్, తేజావత్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఝాన్సీరెడ్డి



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోనిమాటేడు జగ్గా తండా గ్రామంలో వివాహ వేడుకల్లో పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. గ్రామంలోని పార్టీ ఉపాధ్యక్షులు రాములు కుమారుడు, జగన తండాలోని కాంగ్రెస్ కార్యకర్త వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు సుంచు సంతోష్, పట్టణాధ్యక్షులు సోమా రాజశేఖర్, సీనియర్ నాయకులు పెద్దగాని సోమన్న, కిషన్ యాదవ్, గ్రామాధ్యక్షులు మహేష్, గ్రామ ముఖ్యనాయకులు, పార్టీ ముఖ్యనాయకులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే మోరిలో వేసినట్లే...

- విజయ సంకల్ప యాత్రలో మాజీ మంత్రి రాజేందర్



నవతెలంగాణ-పాలకుర్తి

రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌ని నమ్మి ఓటు వేస్తే ఆ ఓటు మోరిలో వేసినట్లేనని బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ మంత్రి ఈటెల రాజేందర్ అన్నారు. బిజెపి విజయసంకల్ప బస్సు యాత్రలో భాగంగా శుక్రవారం మండలంలోని గూడూరు, బమ్మెర, పాలకుర్తి, దర్దేపల్లి, మల్లంపల్లి, వావిలాల గ్రామాల్లో బస్సు యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ 10ఏళ్లుగా రాష్ట్ర ప్రజలను బీఆర్ఎస్ దోచుకుందన్నారు. ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్‌కు ఓటు వేయరాదని ప్రజలకు పిలుపునిచ్చారు. దేశంలో కాంగ్రెస్ పార్టీకి పార్లమెంటు ఎన్నికల్లో 40 స్థానాలు దాటవని జోస్యం చెప్పారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. దేశాన్ని కాపాడుతూ, సేవకుడిగా పనిచేయడం నరేంద్ర మోడీకే సాధ్యమన్నారు. రాబోవు పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు బిజెపికే పట్టం కట్టాలని పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేంతవరకు ప్రజల పక్షాన పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత రెడ్డి, బిజెపి నాయకులు లేగ రామ్మోహన్‌రెడ్డి, దొంగరి మహేందర్, దుంపల సంపత్, మారం రవి కుమార్, కర్ర శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

వ్యాయామ ఉపాధ్యాయ ఉద్యోగాలు పెంచాలి

నవతెలంగాణ-చిన్నగూడూరు

మహబూబాబాద్ జిల్లాలో వ్యాయామ ఉపాధ్యాయ ఉద్యోగాలను పెంచాలని వ్యాయామ ఉపాధ్యాయ శిక్షణ నిరుద్యోగి గంగాధర అనిల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 11,062 ఉపాధ్యాయ ఉద్యోగ నియామకాలకు నోటిఫికేషన్ విడుదల చేసిందని, మహబూబాబాద్ జిల్లాలో కేవలం 2 వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులకు మాత్రమే కేటాయించడం చాలా నిరాశపరిచిందని తెలిపారు. నిరుద్యోగుల యందు దయ తలచి వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులను పెరిగే విధంగా ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు.

గూడూరు సీఐగా బాబురావు



నవతెలంగాణ-గూడూరు

గూడూరు సీఐగా బాబురావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గూడూరులో సీఐగా బాధ్యతలు చేపడుతున్న దాసు నాయక్ బదిలీగాక బాబు రావు శుక్రవారం బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ సిబ్బంది హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

ప్రేమ వివాహం ఆదర్శంగా ఉండాలి : పరశురాములు



నవతెలంగాణ-చిన్నగూడూరు

ప్రేమ వివాహం చేసుకున్న దంపతులు ఇతరులకు ఆదర్శంగా ఉండాలని బీఎస్పీ జిల్లా కార్యదర్శి ఐనాల పరశురాములు అన్నారు. మండలంలోని మంగోళీగూడెం గ్రామానికి చెందిన డెంకెల నవీన్ గౌడ్, శ్రీలతలు ఇటీవల ప్రేమ వివాహం చేసుకున్నారు. పరశురాములు, లైవ్ బంజారా రాష్ట్ర ముఖ్య సమన్వయకర్త గుగులోతు రమేష్ నాయక్, డోర్నకల్ అసెంబ్లీ మహిళా కన్వీనర్ జీనక సువార్త శుక్రవారం వారి నివాసానికి వెళ్లి ఆశీర్వదించారు. అనంతరం బీఎస్పీ గ్రామ శాఖ సమీక్ష సమావేశం నిర్వహించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ శ్రేణులు గెలుపు కోసం శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. అనంతరం మండలాధ్యక్షులుగా డెంకెల నవీన్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షులుగా గుగులోత్ అజయ్ నాయక్‌ను నియమించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మండలాధ్యక్షులు జినక కృష్ణమూర్తి, నాయకులు సదినం భరత్, సదినం రమేష్, లూనావత్ భాను నాయక్, లూనావత్ మహేష్ నాయక్, గుగులోత్ చరణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పోనుగోడు పాఠశాలకు పూల్ సింగ్ రావద్దు

- విద్యావేత్త కోరే వెంకన్న



నవతెలంగాణ-గూడూరు

మండలంలోని పోనుగోడు ప్రభుత్వ పాఠశాలకు పూల్‌సింగ్ అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు మళ్లీ రావడానికి ప్రయత్నాలు చేస్తున్నాడని పాఠశాల కూడా రావద్దని పాఠశాలను దత్తత తీసుకున్న విద్యావేత్త ఐఏఎస్ అకాడమీ చైర్మన్ కూర వెంకన్న అన్నారు. శుక్రవారం పాఠశాల ఆవరణంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. పాఠశాలను దత్తత తీసుకొని ఎంతో అభివృద్ధి చేస్తుంటే ప్రభుత్వ ప్రధానోపాధ్యాయుడిగా చార్జీ తీసుకున్న పూల్ సింగ్ పాఠశాలను డ్యామేజ్ జరిగిందన్నారు. పాఠశాల నుండి డిప్యూటేషన్‌పై కొత్తగూడెం మండలంలో జాయిన్ అయ్యాడని అప్పటి నుండి ఇప్పటివరకు పాఠశాలకు సంబంధించిన లెక్కలు చూపలేదని పూల్ చార్జీ ఇవ్వలేదని తెలిపారు. చార్జీ ఇవ్వకపోవడానికి కారణం ఏంటి..? మళ్లీపాఠశాలకు రావాలని తీవ్ర ప్రయత్నం చేస్తున్నాడని వచ్చినట్లయితే గ్రామ ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని తెలిపారు. విద్యార్థులకు ఎంతో నాణ్యమైన విద్యను అందించాలని లక్ష్యంతో పాఠశాలను దత్తత తీసుకొని పెట్టుబడి పెట్టి పిల్లలకు విద్యాబోధన చేపడుతున్నానని, పాఠశాలకు సంబంధించిన ఎలాంటి లెక్కలు కావాలన్నా అందరికీ అందజేస్తానని తెలిపారు. ఎవరి స్వార్థం వారు కాకుండా పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల భవిష్యత్తు గురించి ఆలోచించాలని వారికి న్యాయం చేయాలని వచ్చే విద్య సంవత్సరం కూడా దత్త తీసుకొని కావలసిన సదుపాయాలు ఏర్పాటు చేస్తానని తెలిపారు.

వర్గీకరణ సాధిస్తాం

- ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ

నవతెలంగాణ-లింగాలఘనపురం

మాదిగ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని వారి త్యాగాలను వృథాగా పోనివ్వకుండా వారి ఆశయాల సాధన కోసం ఉద్యమిస్తామని ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ, ఎంఎస్‌పీ జిల్లా అధికార ప్రతినిధి సందెన రవీందర్ మాదిగలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎంఎస్‌పీ, ఎంఆర్‌పీఎస్, ఎంఎస్ఎఫ్‌ల ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగ అమరవీరుల త్యాగాల సాక్షిగా వారి స్ఫూర్తితో మా ప్రయాణాన్ని కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుంటి భీమయ్య మాదిగ, మోత్కుపల్లి అగయ్య మాదిగ, ప్యాట యకయ్య మాదిగ, కుంటి రామ్ చందర్ మాదిగ, గట్టగళ్ల బాబు మాదిగ, గట్టగల్ల విష్ణు మాదిగ, రాగల్ల ఆనంద్ మాదిగ, ప్యాట భాస్కర్ మాదిగ, బందరపు కర్నాకర్ మాదిగ, బల్లె మల్లేష్ మాదిగ, నక్క వంశీ మాదిగ, రమేష్ మాదిగ, రాగల్ల కరుణాకర్ మాదిగ, సోమయ్య మాదిగ, గట్టగల్ల యాకయ్య మాదిగ, బైరపాక లక్ష్మీ రామ్ నర్సయ్య, ప్యాట బన్నీ మాదిగ, యాదగిరి మాదిగ, అంజయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ చేపట్టాలి

నర్మెట్ట : మాదిగ అమరవీరులను స్మరిస్తూ శుక్రవారం నర్మెట మండల కేంద్రంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా ఉపాధ్యక్షులు కొంపెల్లి అంబేద్కర్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు పార్లమెంటు సమావేశాలు ఏర్పాటు చేసి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జాతీయ నాయకులు చుంచు రాజు మాదిగ, జనగామ జిల్లా కార్యదర్శి కంతి చరణ్ మాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల ధ్యక్షులు బిచ్చల వంశీ మాదిగ, సీనియర్ నాయకులు ఇరుగు కృష్ణమూర్తి మాదిగ, రాయరపు ఉపేందర్, గద్దల నర్సింగరావు, గోలకొండ యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

సీఐను సన్మానించిన బీఎస్పీ నాయకులు



నవతెలంగాణ-బయ్యారం

నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన గార్ల-బయ్యారం సీఐ భూక్యా రవి కుమార్‌ను శుక్రవారం బహుజన సమాజ్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షుడు అజ్మీర వెంకన్న నాయక్ శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో గార్ల మండలాధ్యక్షుడు సుధాకర్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, బానోతు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

జేత్రాం కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

మండల పరిధిలోని కొత్తపేట గ్రామపంచాయతీకి చెందిన భుక్యా జేత్రాం శుక్రవారం గుండె సంబంధిత వ్యాధితో మరణించడంతో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆయన మృతదేహానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి భుక్యా ప్రవీణ్ నాయక్, మాజీ సర్పంచ్ గుగులోత్ శ్రీనివాస్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

భక్తి భావం పెంపొందించుకోవాలి : ఎస్ఐ జగదీష్

నవతెలంగాణ-తొర్రూరు

ప్రతి ఒక్కరు భక్తిభావం పెంపొందించుకోవడం ద్వారా సన్మార్గంలో పయనించేందుకు దోహదపడుతుందని ఎస్సై జగదీష్ అన్నారు. శుక్రవారం తోర్రూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని కాకతీయనగర్ కాలనీలో పస్తం సాంబ శివదీక్ష చేపట్టిన సందర్భంగా గురుస్వాములు నర్మెటి అబ్బాస్వామి, టేకి సమ్మయ్య, తూర్పాటి శివగోపాల్, వెంకన్న, సంజీవ అధ్యక్షతన పటంపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సై జగదీష్ పాల్గొని నేషనల్ బేడ(బుడగ)జంగం రిజర్వేషన్ పోరాట సమాఖ్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పస్తం సైదులుతో కలిసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్, దంతాలపల్లి, దాట్లలోని శివ స్వాములు పాల్గొన్నారు.

4వ తరగతి ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లాలోని నాలుగవ తరగతి ఉద్యోగుల క్యాలెండర్‌ను శుక్రవారం కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్‌లు కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాలుగో తరగతి ఉద్యోగులు కలెక్టర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు టి.శ్రీధర్, కార్యదర్శి మీసాల భాస్కర్, కోశాధికారి యా.శేఖర్, దామోదర్, నారాయణ, సుధాకర్, జ్యోతి, సునీత, కనకతార, పద్మ, రేణుక, ఉదయ్ కుమార్, కృష్ణ, బిక్షపతి, యాకూబ్ పాషా పాల్గొన్నారు.

తాపీ మేస్త్రీల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-మరిపెడ

మండలంలోని తాపీ మేస్త్రీల సంఘం-2024 క్యాలెండర్ ఆ సంఘం గౌరవ అధ్యక్షులు ఎర్రమళ్ళ కొండయ్య శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మండల కమిటీ అధ్యక్షుడు ధారావత్ వెంకన్న అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బానోత్ మాల్సూర్, బొడ్డు వెంకన్న, గౌరవ సలహాదారులు అలవాల ఉపేందర్ ప్రజాపతి, పెద్ద బోయిన జనార్దన్, సెంట్రింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు అలువాల మల్లేశం, గౌరవ అధ్యక్షుడు బోగోజు రత్నాచారి, ప్రధాన కార్యదర్శి గంజి శీను మేస్త్రి, మార్బుల్ అధ్యక్షుడు పఠాన్ పాషా, ప్రధాన కార్యదర్శి పెయింటింగ్ అధ్యక్షులు ఇస్లావత్ సుధాకర్ మేస్త్రి, మండల కమిటీ కార్యదర్శి మట్టి మురళి మేస్త్రి, బోడ శేషగిరి మేస్త్రి కార్యదర్శి ఎస్‌కె అమీన్ మేస్త్రి, ఇమామ్ పాషా, గుండెపుడి లచ్చు తదితరులు పాల్గొన్నారు.